website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

మార్చి 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-










# హార్ధిక శుభాకాంక్షలు !

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్‌గా మరియు
దేవాదాయ ఉద్యోగుల, అర్చకుల సంక్షేమ ట్రస్ట్ చైర్మన్‌గా
నియమితులైన శ్రీ ఐ.వై.ఆర్. క్రిష్ణారావు గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు.







ఇట్లు,
**శివానందస్వామి,** అర్చకులు,
పాకాల, చిత్తూరు జిల్లా.
సెల్ : 94948 07544



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్
చైర్మన్‌గా మరియు దేవాదాయ
ఉద్యోగుల, అర్చకుల సంక్షేమ ట్రస్ట్ చైర్మన్‌గా
నియమితులైన శ్రీ ఐ.వై.ఆర్. క్రిష్ణారావు గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు.
**రాళ్ళపల్లి రామసుబ్బారావు**
రిటైర్డ్ తహసీల్దార్,
బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు, నెల్లూరు.





ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్
చైర్మన్‌గా మరియు దేవాదాయ
ఉద్యోగుల, అర్చకుల సంక్షేమ ట్రస్ట్ చైర్మన్‌గా
నియమితులైన శ్రీ ఐ.వై.ఆర్. క్రిష్ణారావు గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు.
**గణపవరపు రంగారావు**
బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు,
పత్తిపాడు, గుంటూరు జిల్లా.



## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే** బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను.** S.B.I.Online A/C No:
నెం:**30186257961**For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No:
నెం:**36673070001720,**
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
**డి.డి.లు యజ్ఞోపవీతం,** మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.


మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


సంపుటి : 13 (8) మార్చి 2016 సంచిక : 12


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


సంపాదకీయం :5
మార్చి,ఏప్రిల్‌పండుగలు,
శుభముహుర్తాలు. :6
ఈ బడ్జెట్‌లో రూ.500కోట్లు కేటాయించాలి :7
తెలంగాణ బ్రాహ్మణ కార్పోరేషన్‌కు దశ,దిశ ఏర్పాటు చేయాలి :8
బ్రాహ్మణ కార్పోరేషన్ బలోపేతం చేస్తా- శ్రీ ఐ.వై.ఆర్ :9
అర్చకుల,బ్రాహ్మణుల సమస్యలు :10
వేధాధ్యయం మా పాపమా? :11
**ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు :12
**ధారావాహికం:** మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు :13
వార్తలు :14,15
వేదము-జ్ఞాన ఘణము- శ్రీతెలకపల్లి :16
వార్త :17
హ్యూస్టన్‌లో "అసమాన అనసూయ"గ్రంథాదిష్కరణ :18
దేవాలయ వార్తలు :19
శ్రీ ఐ.వై.ఆర్.కృష్ణారావు -పరిచయం :20
త్రిపురాంతక క్షేత్రంకు వచ్చిన విరాళాలు :21
**ధారావాహికం:** పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు :22,23
నాన్నపై గజల్,అన్న ప్రాశన విధివిధానాలు :24
వసిష్టకృత పరమేశ్వర స్తోత్రం :25
వార్తలు :26
అతలం నుండి పాతాళం వరకు . . . :27
**ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం :28
బ్రాహ్మణ యువతీ నీ విలువ తెలుసుకో. . . :29,30
**ధారావాహికం:**బంగారంలో తరుగు ఎంత తీయాలి ? :30
**ధారావాహికం :** చిన్నారుల పేజి-నాడీజంఘుని క్షమాగుణమ్ :31,32
హిందువుల్లో ఇంతమంది దేవుళ్ళా,షట్ చక్రాల గురించి :32
**ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- :33
మార్చి నెల రాశిఫలాలు :34,35
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం :36
హైదరాబాద్ వారి వివాహ సమాచారం :37,38



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.

శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ ఏ.వి.యస్.శివ,ఒంగోలు,సెల్: 8096258187

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ గుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్: 99 66250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రికచందాలుబుక్‌చేయవచ్చును.**

## DECLARATION

**Statement about ownership and other Partuculars about YAGNOPAVEETHAM (According to Form IV Rule 8,circulated by Register of Newspapers for India.)**

| | |
|---|---|
| 1. Place of Publication | : MARKAPUR-523316, Prakasam Dist., A.P |
| 2. Periodicity of Publication | : Monthly |
| 3. Printer's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 4. Publisher's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 5. Editor's Name | : ORUGANTI MALLIK |
| Nationality | : Indian |
| Address | : 5/51, Sivalayam Street, MARKAPUR-523316 |
| 6. Name & Address of the Individuals who own the news or shareholder holding more than 1% of the capital | : 5/51, Sivalayam Street MARKAPUR-523316 Prakasam dist., |

I, ORUGANTI MALLIK, hereby declare that the particulars given abover are true to the best of my knowledge and belief.

Sd.
ORUGANTI MALLIK
Signature of the Publisher.

Date: 29-02-2016

## ఫిబ్రవరి నెలలో చేర్పించిన
### యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా హరిప్రసాదరావు - 4 వార్షికచందాలు

మా విజయనగరం ప్రతినిధి- శ్రీడి.శ్రీనివాస్ ,- 3 వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -2 వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ కాశీనాథ్‌శర్మ,- ఒక వార్షిక చందా.

మా ఎర్రగొండపాలెం ప్రతినిధి శ్రీదేవులపల్లి పవన్‌కుమార్, ఒక వార్షిక చందా.

మా ఆత్మీయులు శ్రీ విజయకుమార్ హైదరాబాద్- ఇద్దరిని.

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావందనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.** మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండికేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.** మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.** నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ. 50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.


4. పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

5. సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్ **9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

గాయత్రి యంత్రం






## సంపాదకీయం

# ఐ,వై,ఆర్,పైనే గంపెడు ఆశలు!

ఆంధ్రరాష్ట్రంలో నారాచంద్రబాబునాయుడు బ్రాహ్మణ కార్పోరేషన్ ఒకటి ఏర్పాటు చేయడం తద్వారా కొందరు బ్రాహ్మణులకు ఉపాధి నొందడం, కార్పోరేషన్ ద్వారా వేలాది మంది విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు,నిరుద్యోగ బ్రాహ్మణ విద్యార్ధులకు ఉచిత శిక్షణ,వ్యాపార,పారిశ్రామిక రంగాలలో అడుగెట్టేందుకు సబ్జిడీతో కూడిన ఋణాలు అందజేయాలని ప్రారంభించడం వంటి మహత్తరకార్యక్రమాలు నిర్వహించబడడం ఎంతైనా అభినందనీయం. ఈ తరుణంలో నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ సెక్రటరీగా సమర్ధ వంతంగా పనిచేసిన 'మన' ఐ.వై.ఆర్ కృష్ణారావు ఈ కార్పొరేషన్ తొలి ఛైర్మన్‌గా నియమింపబడడం చాలా శుభసూచకం. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట్ చెంగవల్లి సమర్ధవంతంగా ఆయన బ్రాహ్మణులకు ఉపయోగపడే పథకాల రూపకల్పన చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి పథకాలను గురించి వివరించి తద్వారా బ్రాహ్మణ సామాజికవర్గం వినియోగించుకొనేందుకు దోహదపడ్డారు. రాష్ట్రస్ధాయిలో వున్న పలు స:గాలను,ఆ సంఘాల నేతల్ని ఎంతవరకు అవసరమో అంతవరకు వారితో మమేకమయ్యారు మినహా ఎవరితో రాసుకోని,పూజుకోని తిరగలేదు. అందువల్ల ఆయనకు ఎలాంటి మచ్చా ఏర్పడలేదు.

కృష్ణారావుగారిపై గంపెడంతో ఆశతో బ్రాహ్మణీకం వుంది. ఇంకా ఇంకా ఆశిస్తున్నారు. ముఖ్యంగా కార్పొరేషన్‌కు చంద్రబాబుగారు ఎన్నికల్లో ప్రకటించిన రూ.500కోట్లు మన కార్పొరేషన్‌కు దక్కేలా ఆయన చంద్రబాబుతో వున్న సాన్నిహిత్యాన్ని వినియోగించాలి.అపుడే ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టవచ్చు. వైద్యపరంగాను ఆర్ధిక సహాయం,తిరుమల తిరుపతి దేవస్ధానం సహకారంతో రాష్ట్రంలోని ప్రతి డివిజన్‌లో ఒక వేదపాఠశాలను ఏర్పాటు చేయాలి.ప్రతి ఆలయ అర్చకునికి కనీస వేతనం ఏర్పాటు చేయాలి. వేదం నేర్చుకొనే విద్యార్ధులకు తి.టి.డి ద్వారానే రూ.ఒక లక్ష ప్రోత్సాహక నగదు,ఆలయాల్లో ఉద్యోగం ఇవ్వాలి. వృద్ధులకు అనాధాశ్రమాలు జిల్లాకు ఒకటైనా నెలకొల్పే ప్రయత్నం చేయాలి. ఏఅండాదండలేని నిరుపేదలైన బ్రాహ్మణులకు, అలాగే ఉన్నత విద్య చదివి,ఉద్యోగ వయసుకు మించినవారికి భృతి ఏర్పాటు జరగాలి. అర్చకపురోహితులకు, క్యాటరింగ్ చేసుకొనేవారిని వివాహం చేసుకొనే అమ్మాయికి ప్రభుత్వం కనీసం రూలక్ష ప్రోత్సాహక నగదు ఇవ్వాలి.ఆస్ధికత్వం బ్రాహ్మణుని ఆస్థి కనుక దేవాదాయ ధర్మాదాయ శాఖలో 50శాతం బ్రాహ్మణులకు ఉద్యోగం ఇచ్చేలా కృషిచేయాలి.అలాగే ధర్మకర్తలి మండలిలో తప్పక ఒక బ్రాహ్మణునికి రిజర్వేషన్‌తో నియమించేలా కృషిచేయాలి.ఇవన్నీ కృష్ణారావుగారి వల్లే జరగాల్సి వుంది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# మార్చి ,ఏప్రెల్ నెలల పండుగలు, సెలవులు మరియు శుభముహూర్తాలు



**మార్చి 2016**

21 ఉగాది -తెలుగు సంవత్సరం.
28 శ్రీరామనవమి.
29 ధర్మరాజ దశమి.
31 వాడపల్లి తీర్థం,అమలాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి రథోత్సవం.

**ఏప్రెల్ 2016**

8 వతేది ఉగాది
9వ తేది సౌభాగ్యశయన వ్రతం
10వ తేది గణేషగమన పూజ
11వ తేది లక్ష్మీ పంచమి.
12వ తేది స్కంధ పూజ యమునా జయంతి
13వతేది సూర్యపూజ మేషసంక్రమణము,అశ్వినీకార్తె
14వ తేది అశోకాష్టమి, అంబేద్కర్ జయంతి
15వ తేది శ్రీరామనవమి.
16వ తేది ధర్మరాజ దశమి.
17వ తేది దమన ఏకాదశి,మొహరం పీర్లపండుగ,రుక్మిణీపూజ
15వతేది వామన ద్వాదశి
16వ తేది మహావీర జయంతి,అనంగ త్రయోదశి.
20వతేది ఇంద్రపూజ
22వ తేదీ హనుమ విజయోత్సవం,చిత్రగుప్త వ్రతం
25వ తేదీ సంకష్టహర చతుర్థి.
27వతేది ధరణికార్తె.మత్స్య జయంతి.
30వతేదీ శుక్రమౌఢ్యమి ప్రారంభం.

## మార్చి నుండి ఏప్రెల్ 16వతేదీ వరకు ముహూర్తాలు

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

2016 మార్చి 22 మంగళవారం ఫాల్గుణ శుద్ధ చతుర్ధశి ఉత్తరా నక్షత్రం,వివాహ,గృహారంభ ప్రవేశం,బోరింగులకు ధనుషి రహితం.రాత్రి.తె॥ 1.35,మకరం రాత్రి గం॥3.06,కుంభం చోర తెల్లి॥ 5.24.

2016 మార్చి 23 బుధవారం పాల్గుణ శుద్ధ పౌర్ణి ఉత్తర నక్షత్రం,నూతన వాహన ప్రారంభం,రిజిస్ట్రేషన్ మిధున రాశి,మధ్యా॥ 12.48,కర్కాటకం మధ్యా॥ 1.45,సింహరాశి సాయం॥ 4.05,హస్త వివాహ,గృహప్రవేశం, గర్భాదానం,తుల చోర రాత్రి.9.25,ధనుషిర రాత్రి 1.31,వివాహ,గృహారంభ,ప్రవేశం,బోరింగు కుంభరాశి తెల్ల.5.20.

2016 మార్చి 24 గురువారం ఫాల్గుణ శుద్ధ బహుళ పాడ్యమి హస్తా,పెళ్ళి చూపులు, నిశ్చయ తాంబూలాలు,వ్యాపారం మిధునం రాశి మధ్యా॥ 12.44,కర్కాటక రాశి మధ్యా॥
1.41,సింహం చోర సాయం॥ 4.51,చిత్త - వివాహ,గృహప్రవేశం,ధనుషి రాత్రి 1.27,మకర రాశి రాత్రి.2.58, గృహారంభ,ప్రవేశం,బోరింగు,వివాహం కుంభం చోర తెల్లి॥ 5.16.

2016 మార్చి 25 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ బహుళ విదియ చిత్త నూతన వాహన ప్రారంభం,కర్నాటక వసు మధ్యా॥ 1.37,సింహం మధ్యా॥ 4.47,వివాహ,గృహప్రవేశ,గర్భాదానం,తుల రాశి రాత్రి 9.17,స్వాతి గృహ ప్రవేశం, వివాహం,ధనస్సు చోర రాత్రి.1.23,మకరం.రాత్రి.2.54వివాహ,గృహారంభ,ప్రవేశం కుంభం తెల్లి॥ 4.54.

2016 మార్చి 26 శనివారం ఫాల్గుణ శుద్ధ బహుళ తదియ వ్యాపారం,సింహరాశి సాయం॥4.43,వివాహ,గృహప్రవేశ, గర్భాదానం తులరాశి రాత్రి.9.13,ధనుషి వసు రాత్రి.1.19.

### ఏప్రెల్ 2016- చైత్రమాసం

ఏప్రెల్ 8వతేది - శుక్రవారం,శుక్లపాడ్యమి,అశ్వని నక్షత్రం మేషలఘ్నం ఉద॥ 7.10ని॥లకు నూతన కార్యక్రమములు,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు,నూతన వస్త్ర ధారణ,వస్త్రము,యాత్రలకు, అన్న ప్రాశన,క్రయ,విక్రయములు

ఏప్రెల్8వతేది- మిధన లఘ్నం ఉద॥ 10.14ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్యాలయములు ప్రారంభించుట,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు, అన్న ప్రాశన,క్రయ,విక్రయములు మొదలగు దస్త్రములకు.

ఏప్రెల్ 8వతేది- తులా లఘ్నం రాత్రి గం॥ 8.15ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్లాయములు ప్రాంభం,విదేశి దరకాస్తు,వీసా దరకాస్తు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు,వస్త్రములకు.

ఏప్రెల్9వతేదీ- శనివారం,శుక్ల తదియ,భరణి, మిధున లఘ్నం ఉద॥ 10.40ని॥లకు,దస్త్రం,నూతన వస్త్రధారణ ,క్రయ,విక్రయాదులు,


ఏప్రెల్ 11వతేది సోమవారం-శుక్ల పంచమి,రోహిణి,మేషలఘ్నం,ఉద॥ 7.12ని॥లకు అక్షరాభ్యాసం,అన్న ప్రాశన,శంకుస్థాపన, దస్త్రములు,ఉపనయనము,క్రయవిక్రయములు,మిధున లఘ్నం ఉద॥ 11.28ని॥లకు క్రయవిక్రయములు,దస్త్రం,

ఏప్రెల్ 15వతేది శుక్రవారం శుక్ల నవమి,పుష్యమి,మిధున లఘ్నం ఉద॥ 9.45ని॥లకు,అక్షరాభ్యాసం,శంకుస్థాపన,నూతన కార్యాలయ ప్రారంభం,దస్త్రం,ఉపనయనం,గృహప్రవేశం,బోరులు ప్రారంభం

ఏప్రెల్ 16వతేది- శనివారం,శుక్ల దశమి,ఆశ్లేష,మిధున లఘ్నం ఉద॥ 11.10ని॥లకు అన్న ప్రాశన,క్రయవిక్రయాలు,దస్త్రం.

**నిత్యాన్నదాన సత్రాల సమాచారం ఇవ్వండి! ప్రచురిస్తాం!**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలోని పుణ్యక్షేత్రాల్లో వున్న నిత్యాన్నదాన సత్రాల వివరాలు,చిరునామా,సెల్ నెంబరు అధ్యక్ష,కార్యదర్శుల వివరాలు తెలపండి. మీ పేరుతో సేకరణగా ప్రచురిస్తాం. -యజ్ఞోపవీతం,డస్క్.



**నేటి శ్లోకం**

కరాగ్రే వసతే
ఆండ్రా యిడ్
కర మధ్యే వాట్సాప్
కరమూలేతు ఫేసుబుక్
ప్రభాతే **మొబైల్** దర్శనం

తప్పుచేశానని వేలెత్తి చూపడం కాదు.వేలుదించి సరైన మార్గంలో నడిపించు

# బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఈ బడ్జెట్‌లో రూ.500కోట్లు కేటాయించాలి!



ఈ ఏడాది 2016-17 వార్షిక బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500కోట్లు కేటాయించాలని ఆంధ్రరాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబుకు **"యజ్ఞోపవీతం"** సవినయంగా కోరుతున్నాము. రాష్ట్రరాజకీయాలకు అతీతంగా ధర్మానికి కట్టుబడి వుండే బ్రాహ్మణులు ఎప్పుడూ మీకు రుణపడి వుంటాము.

దేశచరిత్రలోనే మొట్టమొదటిసారిగా బ్రాహ్మణుల కష్టనష్టాలను ఎరింగి **"బ్రాహ్మణ కార్పొరేషన్"** ఏర్పాటు చేస్తామని,ఏడాదికి రూ.500కోట్ల రూపాయలను కేటాయించి, బ్రాహ్మణ స్థితిగతుల్లో మార్పు చేస్తానని వాగ్దానం చేశారు.తదుగుణ్యంగా ఏడాది లోపుగానే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు తొలివిడతగా రూ.25కోట్లు కేటాయించారు.కాగా కార్పొరేషన్‌కు దశ,దిశ లేకపోవడంతో రూ.25కోట్లు అలాగే వుండిపోయాయి. రెండవ సంవత్సరం బడ్జెట్ నాటికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి,సమర్థదైన వెంకట్ చెంగవల్లిను మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. రెండవ సంవత్సరం బడ్జెట్‌లో రూ.35కోట్లు కేటాయించారు. గత ఏడాది ఖర్చుచేయని రూ.25+ ఈఏడాది (2015-16) రూ.35 మొత్తం రూ.60కోట్లు ఈ 2015-16 సంవత్సరానికి కేవలం స్కాలర్‌షిప్పులకే వినియోగించబడింది. ఈకార్పొరేషన్ స్కాలర్‌షిప్‌లో విషయం గ్రామస్థాయి బ్రాహ్మణుల వరకు (అంటే గ్రామానికి ఒకటి,రెండు లేదా వ్రేళ్ళమీద లెక్కపెట్టగల జనాభావున్న బ్రాహ్మణ కుటుంబీకులకు ప్రాంతాలకు చేరలేదు. కొన్ని స్లమ్ ఏరియాలో నివసించే బ్రాహ్మణులకు ఈ విషయం తెలియదు. అంతేకాదు ఆన్‌లైన్ అంటే తెలియని వారికి, ఇంగ్లీషు అర్థంచేసుకోలేని అనేకమంది బ్రాహ్మణ కుటుంబీకులకు) ఈ పథకం చేరువకాలేకపోయింది.

ఈ ఏడాది 2015-16 సంవత్సరంలో స్కాలర్‌షిప్‌లు తీసుకున్నవారు చాలా తక్కువమందే అని చెప్పాలి. రాష్ట్రం మొత్తంలో 60లక్షలజనాభా వున్న బ్రాహ్మణుల్లో 95శాతం మందికి పైగా బ్రాహ్మణులు కడు బీదరికాన్ని అనుభవిస్తున్నవారే. ఈ సామాజికవర్గాన్ని ఉద్ధరించవలసిన బాధ్యత ప్రభుత్వాలదే.మేధావి వర్గానికి చెందిన బ్రాహ్మణులకు విద్య నభ్యసించుటకు ఆర్థిక స్థోమత లేక, అభిమానంతో **"దేహీ"**అని దేబరించే ఆత్మాభిమానం వీడలేక విద్యకు దూరమై మారు మూల గ్రామాల్లో సామాజిక న్యాయానికి దూరంగా,ఏ అండా దండలు లేకుండా దేవుడ్నే నమ్ముకుని, అర్చకత్వంతో జీవిస్తున్న అనేక బ్రాహ్మణ కుటుంబాలు వున్నాయి. వీరికి అండదండలు అందించాల్సింది ప్రభుత్వమే.స్కాలర్‌షిప్‌లకు సరిపోని బడ్జెట్‌తో **"బ్రాహ్మణ కార్పొరేషన్" ముందుకు సాగాలంటే బీదవాడైన బ్రాహ్మణులకు సహాయమందించాలంటే ఈ బడ్జెట్‌లో 2016-17లో కనీసం రూ.500కోట్లు రాష్ట్రప్రభుత్వం కేటాయించాలి.**

బ్రాహ్మణుల ఉపాధికోసం గ్రాడ్యుయేట్‌లకోసం ఏర్పాటు చేసిన **"చాణిక్య"**పథకం కొత్తగా ఈ పథకం ద్వారా ఉపయోగించుకునే ఏ గ్రాడ్యుయేట్‌కు ఉపయోగంలేదు. ఈ రూపకల్పనలో లోపాలను సరిచేయాలి. ఇప్పటికే సంస్థ(ఫర్మ్) రిజిస్ట్రేషన్ చేయాలని, మూడేళ్ళ ఆడిట్ ప్రతి కావాలని, ప్రాజెక్టు రిపోర్టు కావాలని,6నెలల బ్యాంకు ఖాతా వివరాలు తెలపాలని ఇలా అనేక నిబంధనలు చేర్చారు. కొత్తగా పెట్టిన వాడికి ఇవన్నీ ఎలా వస్తాయి? అంతేకాదలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే వారికి కొద్ది పెట్టుబడి రూ.లక్ష నుండి రూ.5లక్షలతో వ్యాపారం సాగించే వారికి సబ్సిడీతో కూడిన ఋణాలు ఇవ్వాలి. బ్రాహ్మణుడు అంత త్వరితంగా ధైర్యంచేసి ఎక్కువ పెట్టుబడి పెట్టి వ్యాపారం సాగించలేడు. కనుక ఈ దిశన కార్పొరేషన్ ప్రోత్సాహకం ఇవ్వాలి. అలాగే బ్రాహ్మణ మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు వారి కనుగుణమైన వ్యాపారాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలి.సాంప్రదాయ నృత్యాన్ని,కర్ణాటక సంగీతాన్ని ప్రోత్సహించేందుకు కార్పొరేషన్ ద్వారా నృత్య,సంగీత కళాశాలలను ఏర్పాటుచేయాలి.వాస్తవంగా ఈ కళలపై మక్కువ బ్రాహ్మణులకే వుంది. అనంతరం వారికి ఉపాధికి ప్రతి ఉన్నత పాఠశాలలో ఉద్యోగ కల్పన గావించాలి.

వృద్ధులైన ఘనాపాఠీలకు,వేదం చదువుకున్న వృద్ధులకు దేవాదాయ ధర్మాదాయ శాఖద్వారానైనా నెలకు రూ.5వేల భృతి కలుగజేయాలి. దేశ సంస్కృతీ సాంప్రదాయానికి వారు ప్రతీకలు.ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో వేదపండితులు వారి **"పనస"** ద్వారా పఠింపచేసిన శుభసూచక ఆచారంగా ప్రోత్సహించాలి.

కార్పొరేషన్‌కు ఈ ఏడాది రూ.500కోట్ల నిధులు మంజూరు చేస్తేనే బ్రాహ్మణస్థితి గతుల్లో వెలుగులు విరజిల్లుతాయి.కావున బాబుగారు తగు నిధులు మంజూరు చేయాలని విన్నవిస్తున్నాం.

- ఓరుగంటి మల్లిక్, సంపాదకులు

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు దశదిశ ఏర్పాటు చేయాలి!



ఆంధ్రరాష్ట్రంలో చంద్రబాబు ఏర్పాటు చేసినట్లు గానే తెలంగాణాలో కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం యావత్ బ్రాహ్మణ జాతి కే.సి.ఆర్‌ను అభినంధిం చాల్సిందే. రాజకీయాలు ప్రక్కన పెడ్దాం. మన అభ్యున్నతి కి సహకరించేవాడే మనవాడు. ఇది ఇప్పటి ధర్మం.

ఏడాది క్రితం ఆంధ్రరాష్ట్రంలో ఏర్పాటు చేసిన **"బ్రాహ్మణ కార్పొరేషన్'** కు దశ దిశ రూపకల్పనలో అహర్నిశలు యం.డిగా నియమితులైన వెంకట్ చెంగవల్లి కృషిచేసి ఎలాంటి విమర్శలకు తావులేకుండా నిర్వహిస్తున్నందున తెలంగాణా ప్రభుత్వం ఇదే రీతిలో పధకాలను వినియోగించుకోవడం మంచిది. కాకపోతే పధకాల గురించిన సమాచారం ఆంధ్రరాష్ట్రంలో మాదిరిగా ఒక ప్రముఖ దినపత్రికకు చిన్న ప్రకటన ఇచ్చి అందరికీ తెలిసేలోపు వారు దరకాస్తుచేసే చివరితేదీ పూర్తికావడంతో ఎక్కువ మంది బ్రాహ్మ ణీకం వినియోగించుకోలేకపోతున్నారు.ప్రముఖ దినపత్రికలకు ప్రకటనలు ఇచ్చినా,బ్రాహ్మణ పత్రికలకు కూడా ప్రకటనలు లేదా కనీసం ప్రెస్‌నోట్ ద్వారా వివరాలు తెలపాలి. అపుడే గ్రామస్థాయిలో బ్రాహ్మణులు వినియోగిం చుకునే అవకాశం దుంటుంది.

తెలంగాణాలో అర్చకత్వం బ్రాహ్మణులకంటే ఎక్కువ మందే అన్యకులస్థులు వున్నారు. ప్రత్యేకంగా బ్రాహ్మ ణ కార్పోరేషన్ బ్రాహ్మణ అర్చకులకు మాత్రమే వినియోగపడేలా చూడాలి.

## వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ తరుపున కే.సి.ఆర్‌కు జూపూడి వినతి

తెలంగాణ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 16వతేదీన వరల్డ్ బ్రాహ్మిణ్ ఫెడరేషన్ తరుపున జూపూడి విజయ కుమార్,సి.పి.ఆర్.ఓ జయనరసింహారావును కలిసి ఈ క్రింద పేర్కొన్న అంశాలపై చర్చించినట్లు విజయకుమార్ **"యజ్ఞోపవీతం"**కు తెలియజేశారు

1.దేశంలో వున్న బ్రాహ్మణుల వివిధ రకాల సాంప్రదాయాలు అణుగుణంగా వినియోగపడేరీతిలో సంక్షేమ బ్రాహ్మణ భవనం తెలంగాణాలో నిర్మించాలి.

2. ప్రతి జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో అన్ని సౌకర్యములు కలిగిన"బ్రాహ్మణ భవన్"లు ఏర్పాటు చేయాలి.

3.బ్రాహ్మణ బీద విద్యార్ధులకు కే.జి నుండి పి.జి వరకు ఉచిత విద్య,స్కాలర్‌షిప్,హాస్టల్ సదుపాయం,సౌకర్యవంతమైన మంచి గ్రంధాలయం అక్కడ ఏర్పాటు చేయాలి.

4.కళ్యాణమస్తు, ఉపనయన కార్యక్రమాలకు మరియు వితంతు, వృద్ధాప్య భృతిని బ్రాహ్మణులకు అందేలా చూడాలి.

5.ప్రతి జిల్లానుండి ధర్మపరిషత్‌లో ఇద్దరు సాంప్రదాయబద్ధమైన బ్రాహ్మణులను అందులో సభ్యులుగా నియమించాలి.

6.జనాభా ప్రాతిపదికగా ఒక బ్రాహ్మణుడిని నామినేట్ పోస్టుతో ప్రభుత్వం నియమించాలి.


7. కార్పోరేషన్‌లో కార్పస్‌ఫండ్‌ను ఏర్పాటు చేసి బీద బ్రాహ్మణులను ఆదుకోవాలి.

8.బీద బ్రాహ్మణ కుటుంబీకులకు "ఆప్తబంధు" పథకం ఒకటి ఏర్పాటు చేయాలి.

9.వేదం చదువుకున్న వారికి గౌరవ వేతనం ఇవ్వాలి.

10.బీద బ్రాహ్మణులకు,అనాధలైన బ్రాహ్మణులకు వృద్ధాప్య ఆశ్రమాలు ఏర్పాటు చేయాలి.

11.ప్రతి మండలంలో బ్రాహ్మణుల నిత్యాన్నదాన సత్రా లు నిర్మించాలి.



# బ్రాహ్మణ కార్పోరేషన్‌ను బలోపేతం చేస్తా!-శ్రీ ఐ.వై.ఆర్



హైదరాబాద్: స్వయం సమృద్ధి వనరులున్న సంస్ధగా బ్రాహ్మణ కార్పోరేషన్‌ను ఆర్ధికంగా బలోపేతం చేస్తానని ఆ సంస్ధ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు పేర్కొన్నారు. బ్రాహ్మణుల సంక్షేమంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో వుందని,వారికోసం రెండు ప్రత్యేక పధకాలను సి.యం. చంద్రబాబు త్వరలో ప్రారంభిస్తారని వెల్లడించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా,దేవాదాయ ఉద్యోగులు, అర్చకుల సంక్షేమ నిధి ట్రస్టు చైర్మన్‌గా హైదరాబాద్ అబిడ్స్‌లోని ధార్మిక భవన్‌లో ఫిబ్రవరి 14వతేదీన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలని ప్రభుత్వం ఒక్కోటి అమలుచేస్తుందని చెప్పారు.

**శ్రీకృష్ణ సుధామ పథకం:-**బ్రాహ్మణ సమాజంలో ఉన్నత స్థితిలో వున్నవారు ఆర్ధికంగా వెనుకబడినవారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని ఐ.వై.ఆర్.పిలుపు నిచ్చారు.వారికోసం ఇచ్చే విరాళాలన్ని కార్పోరేషన్‌కు అందించాలని కోరారు. "ఎవరైనా తమ తల్లిదండ్రులు పేర లేదంటే వారికి ఇష్టమైన వారి పేరుతో విరాళాలు ఇవ్వవచ్చు. ఆ డబ్బును కార్పస్ ఫండ్‌గా పెట్టి దానిపై వచ్చే వడ్డీతో విరాళాలు ఇచ్చినవారు చెప్పినట్లుగా వితరణ చేస్తామన్నారు. దీనికి **'శ్రీకృష్ణ సుధామ ధర్మనిధి పథకం'** ఎండోమెంటు స్కీంగా నామకరణం చేశామన్నారు.

**సమస్యల్లో ఉన్నవారికి సాయం:-** బ్రాహ్మణ సమాజ అవసరాలు,సమస్యల పరిష్కారం కోసం ఎవరైనా 50శాతం నిధులివ్వడానికి ముందుకు వస్తే మిగిలిన 50శాతం కార్పొరేషన్ ఇచ్చేలా మరో పధకాన్ని తీసుకు వస్తున్నట్లు ఐ.వై.ఆర్.తెలిపారు.కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు ఇచ్చేది డబ్బు దానం కాదన్నారు. సమస్యల్లో వున్నవారు కార్పొరేషన్ చేసే సహాయాన్ని తమ అవసరాలకు ఉపయోగించుకుని,తర్వాత తిరిగి చెల్లించాల్సి వుంటుందని స్పష్టం చేశారు.

**అర్చకులు,వేదపండితులకు ఆరోగ్య భీమా :-** పేద బ్రాహ్మణుల కోసం ఆరోగ్య భీమా పథకాన్ని అందించేందుకు కార్పొరేషన్ కసరత్తు చేస్తుందని ఐ.వై.ఆర్. చెప్పారు. అర్చకులకు,వేద పండితులకు ఆరోగ్య భీమా పథకాన్ని అందించే యోచన వుందని తెలిపారు. అర్చక సంక్షేమ నిధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.125కోట్లు మంజూరు చేసిందని,తి.తి.దేవస్థానం ద్వారా మరో రూ.125కోట్లు వస్తాయన్నారు. తాను ప్రధాన కార్యదర్శిగా వున్నప్పుడు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ పరంగా అవకాశం ఇస్తే బ్రాహ్మణ కార్పొరేషన్ , దేవాదాయ ఉద్యోగులు అర్చకుల సంక్షేమం కోసం పనిచేస్తానని మరే ఇతర పదవులు వద్దని చెప్పానని తెలిపారు. తాను కోరుకున్న విధంగా సి.యం. అవకాశం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అర్చకుల వేతనాల్ని రూ.1500,నుంచి రూ.5000లకు,ఈనెల నుంచి రూ.10,000లకు అంచెలంచెలుగా పెంచామని చెప్పారు.

ఇప్పటివరకు 10వేల మంది విద్యార్ధులకు ఆర్ధిక సహాయంగా రూ.15కోట్లు అందజేశామని,ఇంటింటి సర్వే జరపాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. 10సంవత్సరాల కాలంలో బ్రాహ్మణ కార్పొరేషన్ స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలను రూపొందిస్తామన్నారు.సంస్ధ చైర్మన్‌గా 3 సంవత్సరాల పాటు కొనసాగుతానని,ఈ కాలంలో సంస్ధల అభివృద్ధి,స్వయం సమృద్ధి కోసం పాటు పడతానని వివరించారు. ప్రభుత్వం నుండి తొలుత ఆర్ధికసాయం తీసుకున్నప్పటికీ,భవిష్యత్‌లో ప్రభుత్వ సాయం లేకుండా వీటిని నడిపించాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. సంస్ధ అవసరాలకోసం ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగులను నియమించుకుంటామని తక్కువ ఖర్చుతో సంస్ధను ప్రగతి పధంలో నడపాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. సంస్ధల కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్ విధానంలో పనిచేస్తాయని,కంప్యూటర్ ద్వారానే కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ వై.వి.అనూరాధ, దేవాదాయ ముఖ్య కార్యదర్శి జే.యస్వీ ప్రసాద్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్,బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవల్లి,పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ యం.లింగారెడ్డి,ప్రముఖ పాత్రికేయులు పొత్తూరు వెంకటేశ్వర రావు,ఏ.పి.పి.యస్.సి.కార్యదర్శి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.




### మంచి పద్యం

*- చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు*

**అన్నదానము గొప్పదనవచ్చునే కాని,**
**అన్నంబు జాములో నరిగిపోవు.**
**వస్త్రదానము గూడ భవ్యదానమెగాని,**
**వస్త్రమేడాదిలో పాతదగును.**
**గృహదానమొకటి యుత్కృష్టదానమెగాని,**
**కొంప కొన్నేండ్లలో కూలిపోవు.**
**భూమి దానము మహా పుణ్యదానమెగాని,**
**భూమి అన్యుల జేరిపోవచ్చు.**
**అరిగిపోక,ఇంచుకయేని చిరిగిపోక,**
**నిత్యమై,వినిర్మలమై,నిశ్చలమై**
**యొప్పుచుండు విద్యాదానమొకటి జగతి.**
**అట్టి ఆత్మ విద్య ప్రసాదిత సర్వవ్యాపక**
**సద్గురునికి శరణు శరణు.**

**మరణించినవాళ్ల కోసం శ్రుతిమీరిన విధంగా దు:ఖించడం పిచ్చితనం.అనక తప్పదు.**

# ఆంధ్రాలో అర్చకుల సమస్యలు నెరవేర్చాలి !

**శ్రీఐ.వై.ఆర్.కృష్ణారావు పరిష్కరించవలసిన సమస్యలు:-**

**1.**2007సం॥లో చేసిన చట్టసవరణలోని సెక్షన్ 34 క్లాజ్‌లోని ప్రకారం అన్ని దేవాలయాలలోని వంశపారంపర్య అర్చకత్వం కొనసాగించుట-

**2.**పదవీ విరమణ వయస్సు పెంపును అమలు జరుపుట.

**3.**అర్చక సర్వీసు రూల్సును ప్రత్యేకంగా రూపొందించుట. మొదలైన సమస్యలు చట్టబద్ధం చేయనందున అర్చకులు ఆ ఫలితాలను అనుభవించలేకపోతున్నారు.

**4.**దేవాలయ అర్చకులు సాగుచేసుకుంటున్న భూములు రెవిన్యూ రికార్డులలో మరియు అడంగలులో దేవుని పేరుతోనే వుంటున్నాయి .వాటిని అర్చకుల పేరుతో మార్చుటకు కృషిచేయాలి.

**5.**దేవాలయాల్లో పనిచేసే అర్చకుల అందరిపేర్లు 34 రిజిష్టర్‌లో చేర్చాలి.ఈ రిజిష్టర్‌లో నమోదు కానందున ఆన్‌లైన్‌లో అర్చకుల వివరాలు పొందపర్చలేదు. అందువలన అర్చకులకు సంక్షేమ పథకాలు అందుటలేదు.ఈ విషయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఆలస్యమవుతున్నందువలన సంబంధిత కార్యనిర్వాహణాధికారి నుండి అర్చకునికి సదరు దేవాలయంలో అర్చకత్వం నిర్వహిస్తున్నట్లుగా సర్టిఫికెట్ జారీ చేయుటకు కృషిచేయాల్సివుంది.

**6.**ధూపదీపనైవేద్య పథకం (డి.డి.యన్.యస్) అర్చకులకు రూ. 5000వేతనం పెంచినప్పటికీ,అనేక దేవాలయాలకు వున్న పథకం వివిధ కారణాలతో ఆగిపోయినందున అర్చకులు గత 2సంవత్సరముల నుండి జీతాలు చెల్లించక అర్చకులు అవస్థలు పడుతున్నారు.ఒక్క ప్రకాశం జిల్లాలోనే 128 దేవాలయములు చేరగా,వాటిలో ప్రస్తుతం 30 దేవాలయాలకు ఈ పథకం ఆగిపోయింది. దక్షిణ కోస్తా,రాయలసీమ జిల్లాలలో అనేక దేవాలయాలకు ఈ పథకం మధ్యలో ఆగిపోయింది. ఆయా ప్రాంతాలలో ఈ పథకం పునరుద్ధరించాలి.

**7.**ఆదాయం రూ.2లక్షల లోపు వున్న దేవాలయాలను అర్చకునికి ఆధీనంలోకి వచ్చేలా చూడాలి.

8.అర్చకులకు ఏడాదికి రెండు శైవం,వైష్ణవం,ఇలా ఏసాంప్రదాయానికి చెందిన దేవాలయ అర్చకత్వంపై శిక్షణ ఇవ్వాలి.

9.రిటైర్డ్ అయిన పురోహితునికి పెన్షన్‌తో పాటు,కుటుంబ బాధ్యతలు వున్న వారికి పెన్షన్‌పై ఋణం ఇవ్వాలి.

## కార్పోరేషన్‌కు కృష్ణారావుద్వారా ఆశిస్తున్నవి



1.కార్పోరేషన్ ద్వారా వెలువడే పథకాలపట్ల ప్రచారం జరగాలి. ముఖ్యంగా ఆపథకం ప్రారంభం-ముగింపు తెలియక చాలా మంది తాము వినియోగించుకోలేకపోతున్నారు.

2.తెలుగు దినపత్రికల ద్వారానే గాక బ్రాహ్మణ మాసపత్రికలకు ప్రకటనలు మరియు మీ ద్వారా ప్రెస్‌నోట్లు పంపేలా చూడాలి.

3.ఇంజనీరింగ్ వారికి శిక్షణాతరగతులకు ఎక్కువమంది హాజరు కాకపోవడానికి తగిన సమాచారం సకాలంలో అందడంలేదు. వెబ్‌సైట్ ఈలోగా మూయబడిపోతున్నది.

4.వెబ్‌సైట్ వీలైతే తెలుగులో వుండే ఉపయోగపడతుందని గ్రామస్థాయి బ్రాహ్మణీకం కోరుకుంటున్నారు.

5.సామాజిక భవనాలు,అపరకర్మల భవనాలకు ప్రభుత్వం కేటాయించబడిన వాటికి నిధులు కార్పోరేషన్ మంజూరు చేయాలి.

6.రాష్ట్రస్థాయిలో ఏ రాష్ట్రసంఘం (వివాదాలకు తావులేకుండా) కార్పోరేషన్ ద్వారా ఐ.ఏ.యస్.ఐ.పి.యస్ (రిటైర్డ్)వారితో పలు విషయాలపై ముఖ్యంగా యువత మంచి మార్గంలోకి నడిచేలా సెమినార్‌లు,ప్రసంగాలు చేయించాలి.

7.వృద్ధులకు జిల్లాకో వృద్ధాశ్రమం,విద్యార్థులకు ప్రస్తుతం జిల్లాకో హాస్టల్,జిల్లాలో ఒక వేదపాఠశాల,జిల్లాకో "బ్రాహ్మణ భవన్" ఏర్పాటు చేయాలి.

8.వేదపండితులకు,ఘనాపాఠీలకు నెలసరి భృతి రూ.5వేలు అందజేయాలి.

9.బ్రాహ్మణ మహిళలకు ఉపాధికి ఋణాలు,నృత్యం,సంగీతం పాఠశాలలను ప్రస్తుతం జిల్లాకో పాఠశాలను ఏర్పాటుచేయాలి.

10.ఆస్తికత్వం,బ్రాహ్మణ సాంప్రదాయాలు,ఆచారాలు తెలుసుకొనేందుకు యువతకు పెద్దలచే ప్రసంగాలు ఏర్పాటుచేయాలి.

11.కార్పోరేషన్ ద్వారా "గాయత్రిబ్యాంకు"ను ఏర్పాటుకు తగు పరిశీలన జరపాలి.

12.అర్చకులకు,పురోహితులకు, వేదపండితులకు మరియు క్యాటరింగ్ చేసుకొనే అబ్బాయిలకు పెళ్ళిళ్ళు కాని స్థితి ఏర్పడింది.దీనికి సరైన రెమిడీని కనుకొనాలి.

13.కార్పోరేషన్ కార్యాలయాలు ప్రతిజిల్లాలో బ్రాహ్మణులకు అందుబాటులోకి రావాలి.

- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

**బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.**
**అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.**
**- యజ్ఞోపవీతం**

**చందాదారులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

# వేదాధ్యయనం మా పాపమా?

*మిత్రులారా! ఏన్నో వ్యయ ప్రయాసలకోర్చి, గురుశుశ్రూచేస్తూ, సంవత్సరాల తరబడి పాఠశాలలా వేదాధ్యయనం చేసి, వేద తులమవటం, మేము చేసిన పాపమా?*

అందరికి అన్ని శుభకార్యాములు చేయిస్తూ, యజ్ఞయాగాది క్రతువులు జరిపిస్తూ, పెద్దవాడిగా మంచిచేడులు తెలియజేస్తూ, పురజనుల హితం కోరే పురోహితుడిగా అవ్వటం, మేము చేసిన నేరమా?

***హిందూ సనాతన ధర్మానికి మూలమైన, దేవాలయాలలో భగవత్సేవ చేస్తూ, నిత్యం అందరి శ్రేయస్సు కోసం భగవదారాధనచేస్తూ, ఆగమశాస్త్రంలో చెప్పినట్లు "అర్చకస్య హరిస్సాక్షాత్ చరరూపి నశంసయః" అలా భక్తులు, నడివచ్చే భగవత్ స్వరూపులుగా, చూసేస్థానంలో, ఆలయంలో అర్చకునిగా, ఉండటం మేము చేసిన ఘోరమా?***

**ఇదంతా ఏమిటి అనుకుంటున్నారు? పై చెప్పనవారికి వివాహానికి, ఆడపిల్ల దొరకక పోవటం గురించి..........**

**ఆడపిల్లలూ ! మీరు కోరిన వాటిలో మేము దేనికి తక్కువ...?**

**1.ఆదాయ పరంగానా...? సాఫ్ట్‌వేర్ ఉద్యోగాదాయానికి, ఏమాత్రం తీసిపోము.,**

**2.సినిమాలు, షికారులా...? మిగతావారికన్నా, ఒకడుగు ముందే ఉండగలము...**

**3.వేషధారణ అంటారా..? అదిమన ఆచారం, సాంప్రదాయం, దానికి లభించే గౌరవ మర్యాదలు అమూల్యం...**

ఏప్పటికి సంఘంలో ఉన్నత స్థితిలో ఉండే వీరిని, ఏట్టి పరిస్థితులలో వివిహం చేసుకొమనే, కన్యాకామణు ఒక రకమైతే,వారిని బాగా చదివిస్తూ,ఆధునికతను అలవరిప చేసి, వారి మాటలను సమర్ధిస్తూ, వారి ఇష్టానికే వదిలేస్తున్న, తల్లిదండ్రులు ఓ రకం..


**"చదివిస్తే ఉన్న మతి పోయిందన్న "**అన్న సామెతలా **ఏమౌతుంది బ్రాహ్మణత్వం....? ఏక్కడికి పోతోంది ఈ సమాజం....?**

ఇలా వారిని వివాహానికి నిరాకరించటం అనేది ఏక్కడికి దారితీస్తుంది అంటే మున్ముందు వేదపండితులు, అర్చకులు ఉండే వారట....అనుకునే పరిస్థితికి వస్తుంది....... ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కోనండి.. మీ మద్దుల కన్యారత్నాలను మేల్కోలపండి.....

**( అర్చక,పురోహితుల,వేద పండితుల ఆవేదనను నేటి ఆడపిల్లల తల్లిదండ్రులు,ఆడపిల్లలు అర్థం చేసుకుంటారు కదూ!)**

## రామోజీకి పద్మవిభూషణ్ ఎలా ఇస్తారు ?

పలు ఆర్థిక నేరాలను ఎదుర్కొంటున్న ఈనాడు గ్రూపు సంస్థల అధినేత సిహెచ్ రామోజీరావుకు పద్మవిభూషణ్ అవార్డుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫార్సు చేయడం, కేంద్రం ఈ అవార్డును ప్రకటిం చడంపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీని కోరారు. ఈ మేరకు తాను ఒక వినతిపత్రాన్ని పంపానని ఆయన చెప్పారు. రామోజీ రావుకు ప్రతిష్టాకరమైన ఈ అవార్డును ఇచ్చే ముందు ఆర్థిక నేరాలపై ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిర్ధోషిగా తేలిన తర్వత ఇస్తే బాగుండే దన్నారు. మార్గదర్శి ఫైనాన్సి యర్స్, మార్గదర్శి చిట్ ఫండ్స్, మెసర్స్ మార్గదర్శి మార్కెటింగ్ ప్రవేట్ సంస్థ, రామోజీ ఫిల్మ్ సిటీ, ల్యాండ్ సీలింగ్ చట్టం ఉల్లంఘన కింద అనేక కేసులు ఆయనపై నమోదై ఉన్నాయన్నారు.



## రామోజీకి పద్మభూషన్‌పై ఉండవల్లి ఫిల్ :

పద్మా అవార్డుల ప్రదానానికి సంబంధించి తగిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, ఓ నిర్దిష్ట విధానం రూపొందించేలా కేంద్ర హోం శాఖను ఆదేశించాలని కోరుతూ పార్లమెంటు మాజీసభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ హై కోర్టులో పిల్ దాఖలు చేశారు.అలాగే**ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత సిహెచ్.రామోజీరావుకు ప్రదానం చేసిన పద్మవిభూషణ్ పురస్కారాన్ని రద్దు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.** కేంద్ర హోం శాఖ కార్యదర్శి,ఉభయ రాష్ట్రప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, రామోజీరావును ప్రతి వాదులుగా పేర్కొన్నారు.



**ప్రకాశం పంతులుకు, చాగంటికి అందని "పద్మలు" వివాదస్పదమైన రామోజీకి అందింది!**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున రామోజీతోపాటు మన ప్రభుత్వం తరుపున ప్రకాశం పంతులు మరియు చాగంటికోటేశ్వరరావులకు "పద్మ"కు శిఫారసు చేసి పంపినా,కేవలం రామోజీకి మాత్రమే మన రాష్ట్రం నుండి పద్మ లభించింది. ఇదీ వివాదస్పదమైంది.

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే "యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.





వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

## రావణ-మారీచ సంవాదము

ఉష: కాలమునే తన ప్రాత: విధులను ముగించుకుని రావణుడు రధారూఢుడై, సాగరమున కావలనున్న మారీచుని వద్దకు బయలుదేరెను. మారీచుడు మునివోలె జటావల్కములు ధరించి, భగవధ్యానము నందు నిమగ్నుడై ఉండెను. తనను వెదుక్కుంటూ వచ్చిన రావణున్ని జూచి మారీచుడు కౌగిలించుకుని, భక్తితో ఆసీనుణ్ణి కావించి రావణునికి ఆతిధ్య మిచ్చెను.

రథముపై ఒంటరిగా రావణుడు రావడం మారీచునికి ఆశ్చర్యము కలిగెను! రావణభూపాలా! రథముపై నీవు ఒక్కడివే అవసరపడుతూ రావడంలో ఏదో పనికూడి యున్నదని భావిస్తున్నాను. అదియునుగాక నీవు ఏదో ఆలోచనముతో సాగరమున అలలవలె మనస్సు వేగిరిపడుతున్నట్లుగా తోస్తున్నది. నిగూఢ విషయము కానిచో చెప్పుము. నీకు నా వలన పనియున్నచో నిస్సంకోచముగ తెలుపుము రావణా! అది న్యాయసమ్మతమూ, పాపమూ అంటనిదైనచో వెంటనే చేసెదను-అనంగానే-

మిత్రమా! మారీచా! అయోధ్య రాజ్యాధిపతి దశరధ మహారాజు ఉన్నాడు కదా! అతని పెద్దకుమారుడు రాముడు సత్యపరాక్రముడు. మునిజన ప్రియుడైన అతణ్ణి భార్య సీతతోడ, లక్ష్మణుని తోడ అడవులకు పంపి వేసినాడు. భయంకరమైన దండకారణ్య అడవుల్లోని ప్రశాంత వాతావరణం గల పంచవటిలో అతడుఉంటున్నాడు.అతని సతీమణి సీత అపురూప సౌందర్యవతి. జగదైక సుందరి, అది అటుల కానిమ్ము.నిరపరాధులూ,బలశాలురూ అయిన నా రాక్షస గణమునూ,ఖరునీ ఘోరముగ వధించి అడవిలో అతి నిర్భయముగా తిరుగుచున్నాడు,నిర్ధోషియగు అతని తమ్ముడు లక్ష్మణుడు, రాముని ఆదేశముతో నా చెల్లెలు శూర్పణఖ ముక్కు చెవులను ఖండించి వేసిన దురాత్ముడు,అందుకు ప్రతీకారముగ రాముడు లేని సమయమున చూచి అతని ప్రాణవల్లభ సీతను తీసుకునిపోవ నెంచితిని.అందుకు నీ సహాయము అవసరమై ఉన్నది. నీవొక మాయా మృగరూపమును దాల్చి, రాముణ్ణీ లక్ష్మణునీ దూరముగా తీసుకుని పోవలెను. అపుడు నేను సీతను అపహరించెదను. నీవు నాకు ఇంతమాత్రము సాయము చేసి యధాపూర్వముగ నీవు నీ ఆశ్రమమున నివసింపుము' అని రావణుడు సుతిమెత్తని మాటలు చెప్పడం విని-

'రావణా! సర్వనాశనమగు నీకీ మాటలు ఎవరు చెప్పినారు. నీ నాశనము గోరు శత్రుడెవరో నీకీ ఊహను కల్గించిరి. రావణా! రాముని ప్రతాపము, శౌర్యములింకా నా మన:ఫలకమున వికలము కలిగిస్తూనే ఉన్నవి. విశ్వామిత్రుని యజ్ఞ సంరక్షణమునకై వచ్చిన యాతడు బాలునిగా నున్నపుడే-నాపై నొక బాణము ను సంధించడంతో నేను నూరు యోజనముల మేర సముద్రమున పడి ఉంటిని. నాటి నుండీ భయాకులుడనై తలచి తలచి ఇప్పటికీ బాధపడుచుంటిని. ఇంకనూ నాకు రాముని శరాఘా తము, నా కళ్లకు కట్టినట్లున్నది. పూర్వవైరమును మనసున స్మరిస్తూ, దండకారణ్యములో నావంటివారితో గూడి, వాడి కొమ్ములు గల మృగ రూపమున రాముని చంపబోయితిని. నన్ను జూచి యాతడు ఒక బాణము విసిరెను. రాక్షస సార్వభౌమ-అది నా హృదయమున నాటు కుని, నేను ఆకాశము వరకూ ఎగిరి ఎగిరి తిరిగి సాగరమున పడితిని. నాటినుండీ భీతిచెంది బిక్కుబిక్కుమంటూ యీ స్థానమున జటా వల్కుడనై ఉంటున్నారు. 'క' కారమైన రాజు, రత్నము,రమణి, రథము వంటి భోగ సామగ్రులన్న భయము కలుగుచున్నది. భోగభాగ్యములకు విరక్తి చెంది సదా రాముని ధ్యానముతోనే ఉన్నాను. నిదురపోవు సమ యమున కూడా రాముడే గుర్తుకు వస్తున్నాడు. స్వప్నములో కన్పించి ననూ భయపడుచున్నాను. కావున, రావణా! రాముని పట్ల విరోధము వదిలి లంకకు తిరిగి పొమ్ము. చిరకాలముగ వచ్చుచున్న రాక్షస కులమును రక్షింపుము. రామునికి అరిష్టము తలపెట్టినచో అంతయూ నాశనమ గును-నీకు హితవు చెప్పుచున్నాను. నా సలహా పాటించుము, పరమాత్మ యగు రామునితో విరోధము విడిచిపెట్టుము, పరమదయామూర్తియైన రఘునందనుని భజింపుము. నేను నారద మహాముని వలన అన్ని విషయముల్ను వింటిని. బ్రహ్మ ప్రార్థనమును మన్నించిన శ్రీ మహా విష్ణువు దశరధ కుమారుడైన శ్రీరామునిగా అవతరించినాడు. భూమికి భారంగా ఉన్న రాక్షసుల్నీ, నిన్నూ సంహరించడానికై విష్ణువు మానుష రూపం ధరించినాడు. రాముడు సామాన్య మానవుడు కాదు. శ్రీమన్నారా యణుడు. భూభారమైన రాక్షస జాతిని నిర్మూలించడానికై అవతరిం చాడు. నీవెందుకైనా జాగ్రత్తగా ఉండుము. ఈ ప్రయత్నం విరమించి ఇంటికి పొమ్ము' అని మారీచుడు చెప్పి హితోక్తులను రావణుడు పెడ చెవిని పెట్టినాడు.బ్రహ్మ ప్రార్థనచే మానుషరూపము ధరించిన రాముడు తన ప్రయత్నము తాను చేయుగాక. అతడు సత్యసంకల్పుడు, పరమేష్టి కావచ్చు గాక, నేను తప్పక రాముని వద్దనున్న సీతను తెచ్చియే తీరు దును! మారీచా-రామునితో యుద్ధము సంభవించి, వధించిబడిన పరమ పదము పొందెదను. అతడు పరాత్ముడు కాని యెడల యుద్ధమున రాముని వధించి సీతను పొందెదను. కావున భాగ్యవంతుడా! మారీచా! సిద్ధము కమ్ము, విచిత్రమైన మృగరూపము ధరించి, వెంటనే రామ లక్ష్మణులను దూరమునకు గొని పొమ్ము. ఇప్పటివలె నీవు నీ ఆశ్రమ మున సుఖముగ నుండుము-ఇంకనూ నన్ను భీతిల్లు ప్రయత్నము చేసినచో ఇప్పుడే ఈ ఖడ్గముతో నిన్ను నరికి పారవేతును. అని రావ ణుడు ఆగ్రహముతో పలుకంగానే నన్ను రాముడు సంహరించిన ఈ సంసార సాగరమున కొట్టుమిట్టు లాడకుండా తరించెదను, కానిచో ఈ దుష్ట రావణునిచే చంపబడి యేల నరకమునకు పోవలెను. అని మారీచుడు మనమున తలచి, మరణ మెలాగూ తధ్యము! అది రాముని చేతిలో జరిగిన స్వర్గమైననూ ప్రాప్తించును-అను నిర్ణయమునకు వచ్చి- 'రావణప్రభూ! నీ ఆజ్ఞను అవశ్యము పాలించెదను అంటూ రధమెక్కి, వెండి మచ్చలుగల శుద్ధ బంగారు రూపము ధరించి, రాముని ఆశ్రమ ము వంకగా పరుగిడెను.

మిగతా వచ్చేసంచికలో . . .



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

790.<u>రాశుల వారిగా పుష్కర నదుల వివరణ</u> :

**1.కృష్ణానది పుష్కరములు :** బృహస్పతి కన్యారాశిలో ప్రవేశించగానే కృష్ణానదికి పుష్కరములు వచ్చును. (కృష్ణా జిల్లా విజయవాడ పరిసర ప్రాంతములు)

**2.కావేరీనది పుష్కరములు :**బృహస్పతి తులా రాశిలో ప్రవేశించగానే కావేరీ నదికి పుష్కరములు వచ్చును (తమిళనాడులోని శ్రీరంగపట్నం)

**3.భీమరధీ (తామ్రపర్ణి) నదీ పుష్కరములు :**బృహస్పతి వృశ్చిక రాశిలో ప్రవేశించగానే బీమరధీ నదికి పుష్కరములు వచ్చును. (తమిళనాడులోని బాణతీర్ధము)

**4.పుష్కరణీనది పుష్కరములు :**బృహస్పతి ధనూరాశిలో ప్రవేశించగానే పుష్కరీనదికి పుష్కరములు వచ్చును. (రాజస్థాన్ లోని అజ్మీర్)

**5.తుంగభద్రానది పుష్కరములు :**బృహస్పతి మకర రాశిలో ప్రవేశించగానే తుంగభద్రానదికి పుష్కరములు వచ్చును. (ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లా) కర్ణాటక రాష్ట్రంలో హంపి, విజయనగర ప్రాంతాలు)

**6.సింధునది పుష్కరములు :**బృహస్పతి కుంభ రాశిలో ప్రవేశించగానే సింధునదికి పుష్కరములు వచ్చును. (ప్రస్తుతం పాకిస్తాన్‌లో గలదు) కాశీలోగాని, హరిద్వార్‌లో గాని పుష్కరయోగాన్ని సంకల్పము చేసుకోవచ్చును)

**7.ప్రణీతానది పుష్కరములు :**బృహస్పతి మీనరాశిలో ప్రవేశించగానే ప్రణీతానదికి పుష్కరములు వచ్చును. (ఆంధ్రప్రదేశ్‌లో బెల్లంపల్లి, కాళేశ్వరం, చోప్రా ప్రాంతములలో)

**8.గంగానది పుష్కరములు :**బృహస్పతి మేషరాశిలో ప్రవేశించగానే గంగానదికి పుష్కరములు వచ్చును.(కాశీ, హరిద్వార్)

**9.నర్మదానది పుష్కరములు :** బృహస్పతి వృషభ రాశిలో ప్రవేశించగానే నర్మదానదికి పుష్కరములు వచ్చును. (విజయవాడ నుండి అహమ్మదాబాద్ మార్గములో నున్న అంకలేశ్వర్ స్టేషన్ నుండి బస్సులో నారేశ్వర్‌కు వెళ్లాలి.)

**10.సరస్వతీనది పుష్కరములు :**బృహస్పతి మిధున రాశిలో ప్రవేశించగానే సరస్వతీ నదికి పుష్కరములు వచ్చును. (ఉత్తర ప్రదేశ్‌లోని భీంపూల్ మరియు అలహాబాద్ లోని త్రివేణి సంగమం)

**11.యమునానది పుష్కరములు :** బృహస్పతి కర్కటక రాశిలో ప్రవేశించగానే యమునా నదికి పుష్కరములు వచ్చును. (ఉత్తరప్రదేశ్‌లోని మధుర)

**12.గోదావరినది పుష్కరములు :** బృహస్పతి సింహరాశిలో ప్రవేశించగానే గోదావరి నదికి పుష్కరములొచ్చును (ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి)

**791.** *<u>ఇంటి నుండి బయలుదేరునప్పుడు యీ శ్లోకమును పఠించేది -</u>*

**శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।**
**లోకాబిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥**

**792.**<u>శ్రీబ్రహ్మస్తుతి</u> :

***శ్లో॥ యోగిహృత్పద్మ నిలయం నతజీవహితేరతమ్ ।***
***శ్రుతీనాం జన్మభూమి త్వాం చతుర్ముఖ మహంశ్రయే ॥***

**793.**<u>శ్రీ నవదుర్గా స్తోత్రమ్</u> :

***ప్రధమం శైలపుత్రీ చ ద్వితీయం బ్రహ్మ చారిణీ ।***
***తృతీయం చంద్రఘంటేతి కుష్మాండేతి చతుర్ధకమ్ ॥***
***పంచమం స్కందమాతేతి షష్టం కాత్యాయ నీతి చ ।***
***సప్తమం కాలరాత్రీతి మహా గౌరీతి చాష్టమమ్ ॥***
***నవమం సిద్ధిదాత్రీ చ నవదుర్గా: ప్రకీర్తితా: ।***
***ఉక్తాన్యేతాని నామాని బ్రహ్మణైవ మహాత్మనా ॥***

**<u>794.స్నానము చేస్తూ ఈ శ్లోకాన్ని పఠించేది -</u>**

***శ్లో॥ గంగేచ యమునే కృష్ణా గోదావరి సరస్వతి ।***
***నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు: ॥***

**795.** శరీరమునకు, మనస్సునకు, శీలమునకు, తన జీవనానికి ప్రమాదం కలిగించే సాహసాలకు ముందుకు పోరాదు. మానవతలోని మధురాన్ని గ్రహించి సహజీవనంలో సర్దుబాటుతో సంచరించాలి. ఓర్పనేది మానవు నిలో దైవత్వానికి మారురూపమంటారు. సామరస్యమే సమాజానికి, సంఘంలో జీవించడానికి శ్రేయస్సు, మరెంతో శుభదాయకం.

**796.** రుద్రాక్ష ధారణ చేయడం పూర్వజన్మ సుకృతం. రుద్రాక్ష ధారణ చేయకుండా నిర్వహించే శుభకార్యక్రమాలకు ఏ విధమైన ఫలప్రాప్తి వుండదు. (స్కంధపురాణం)

**మిగతా వచ్చే నెలలో . . .**



అమెరికా సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులైన మన భారతీయుడు శ్రీనివాసన్ తన ప్రమాణాన్ని భగవద్గీత సాక్షిగా చేశారు. ఆయన్ను మనం అభినంధించాల్సిందే కదా మరి!

-తమ మనస్సును అదుపులో పెట్టుకోవడం చేతకాని వాళ్ళు వ్యాపారరంగంలో దిగకూడదు.

వార్తలు

# కడపలో మహాకవి,శతావధాని డా॥ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ 79వ జయంతి



ఫిబ్రవరి:21: డా॥భూతపురి సుబ్రహ్మణ్యశర్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు అల్లసాని పెద్దన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో మహాకవి, శతావధాని డా॥ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ 79వ జయంతి మరియు 14వ స్మారక సాహిత్య పురస్కార ప్రదానోత్సవం కడపలోని సి.పి. బ్రౌన్ స్మారక గ్రంథాలయంలో నిర్వహించబడింది.ఈ సభలో ముఖ్య అతిథిగ్వోవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బేతనభట్ల శ్యామసుందర్ మాట్లాడుతూ డా॥ భూతపురి సుబ్రహ్మణ్యశర్మ సాహితీ ఔన్నత్యగిరి అని అన్నారు.ఆయన కవిగానే గాక అవధాన రంగంలోను,జ్యోతిష వాస్తు శాస్త్రాల్లోను గొప్పవాడని ప్రశంసించారు.తల్లిదండ్రులను గౌరవించడం మనదేశ సంసంస్కృతి అని, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ గొప్పవాడైన తండ్రిపేరిట భూతపురి కుమారులు పురస్కారం అందచేయడం హర్షణీయమైన విషయమన్నారు. ప్రసిద్ధ.జ్యోతిష పండితులు,సాహితీవేత్త,పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జ్యోతిశాఖ అధ్యక్షులు ఆచార్య సి.వి.బి.సుబ్రహ్మణ్యంకు **"భూతపురి"** పురస్కారంతో సత్కరించడం సముచితమని అన్నారు.సభాధ్యక్షులు తిరుమల తిరుపతి దేవస్థానం సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల విభాగం ప్రత్యేక అధికారి ఆచార్య జి.దామోదరనాయుడు ప్రసంగిస్తూ భూతపురి నశించని విద్యాసంపదను కలిగి పలు మహాకావ్యాలను రచించారన్నారు. ఆయన రచించిన శ్రీకృష్ణభారతం ఆధునికకాలంలో వచ్చిన గొప్ప చారిత్రక పద్యకావ్యమని పేర్కొన్నారు.ఆయన పేర పురస్కారాన్ని అందజేస్తూ ఆయన సాహితీ ఘనతను భావితరాలకు సైతం అందించే ప్రయత్నం చేస్తున్న భూతపురి కుమారులు ధన్యజీవులన్నారు.గౌరవ అతిథులుగా వచ్చిన మాజీ శాసనమండలి సభ్యులు షేక్ హుసేన్ సత్యాగ్ని ఉపన్యసిస్తూ భూతపురి శ్రీకృష్ణదేవరాయల చరిత్రను శ్రీకృష్ణభారతంగా మలిచారని అది అష్టదిగ్గజ కవుల శైలిలో రచించబడిన ప్రౌఢకావ్యమని అన్నారు. ఆత్మీయ అతిథి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ విశ్రాంత తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య కె.సర్వోత్తమ రావు,విద్వాన్ కట్టానరసింహులు ,విద్వాన్ బాలచంద్రారెడ్డి,డా॥పాలెం వేణుగోపాల్,ఓబుల కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. (కె.వి.సరోజినిదేవి)



కడపలో జరిగిన ఓ కార్యకమంలో పాల్గొన్న మహిళలు

**గమనిక:** ఈ సంచికతో పాటు త్రిపురాంతక మహాక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా "అన్నదానం" కొరకు చందా రశీదు పుస్తకం (10 రశీదులు) ఫిబ్రవరి నెలలో "యజ్ఞోపవీతం" పత్రికతోపాటు పంపాము. ఆ రసీదులకు సీరియల్ నెంబర్లు వేయబడి వుంది. కనుక పాఠకులు వీలు చేసుకొని విరాళాలు కలెక్ట్ చేసినా చేయకపోయినా తిరిగి రసీదు పుస్తకాలు ఆర్డనరీ పోస్ట్‌లో పంపగలరు. విరాళాలు పంపిన రూ.500/-ఆపై పంపినవారందరికీ త్రిపురాంతకేశ్వరుని ఫోటో,విబూది,కుంకుమ,ప్రసాదం మార్చి నెలఖరులోగా పంపబడును.

-యజ్ఞోపవీతం.




## బాబ్రీ మసీదు కింద హిందూ దేవాలయం

– ఎఎస్ఐ ఆర్గీ ముహమ్మద్ వెల్లడి

అయోధ్యలోని బాబ్రీ మసీదు ప్రాంతంలో హిందూ దేవాలయపు ఆన వాళ్ళు కనిపించాయని **ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ రీజనల్ డైరక్టర్ కె.కె. ముహమ్మద్ చెప్పారు.** 1976–77 సంవత్సరాల్లో అప్పటి డైరక్టర్ జనరల్ ప్రొఫెసర్ బి.బి.లాల్ నేతృత్వంలోని బృందం బాబ్రీ మసీదు ప్రాంతంలో తవ్వకాలు నిర్వహించినప్పుడె హిందూ దేవాలయ శిథిలాలు బైటపడ్డాయని ఆయన తెలిపారు. ఎన్జన్‌ఎణ్ణ భారతీయన్ (నేను భారతీయుడిని) అని మళయాల గ్రంథంలో ఆయన తన జ్ఞాపకాలను ఉటంకించారు. ఇర్ఫాన్ హాబీబ్. రొమిల్లా థాపర్ వంటి వామపక్ష భావ జాలం కలిగిన చరిత్రకారులు బాబ్రీ మసీదు వివాదం పరిష్కారం కాకుండా అడ్డుపడుతున్నారని ఆయన చెప్పారు. ముస్లిం మేధావి వర్గం వామపక్ష భావజాల చరిత్రకారుల భాష్యాలకు లోను కాకుండా ఉండినట్లయితే బాబ్రీ మసీదు వివాదం ఎప్పుడో పరిష్కారమై ఉండేదని ఆయన అన్నారు.

# మీరు చదవతగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-
**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-
**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**
**ఓంకార విజ్ఞానము**
ఓంకారశక్తి వివరము రూ. 50/-
**పరకాయప్రవేశ విద్య**
మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా? రూ. 25/
**గీతా ప్రెస్‌వారి**
**సంధ్యోపాసవిధి** రూ. 25/-
**ఇతరములు:-**
**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**
డా॥పరకాల రమణారావు **రూ.30/**
**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-
**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966

### ఇదే మన సెక్యులిజం!

ఒక **ముస్లీం** మక్కా వెళ్ళాలంటే
ప్రభుత్వం 30శాతం రాయితీ ఇస్తుంది.
ఒక క్రైస్తవుడు జేరూసలేం వెళ్ళాలంటే
35శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.
**అదే**. .. ఒక **హిందువు** హిందూదేశంలో
ఒక అమర్‌నాథ్‌యాత్రకు లేదా కాశీ వంటి
తీర్థయాత్రకు వెళ్ళాలంటే
ఏమి చేస్తుంది.ఈ ప్రభుత్వం మనకు ఏమిస్తుంది???

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య నూతన కార్యవర్గం (కృష్ణమూర్తి వర్గం)




రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య (రిజిస్టర్ నెం.209/84) నూతన అధ్యక్షునిగా సి.వి.యల్. సుబ్రహ్మణ్యం (ఒంగోలు- ప్రకాశం జిల్లా),ప్రధాన కార్యదర్శిగా సి.ఆర్.కె.శేషగిరిరావు,(తిరుపతి-చిత్తూరుజిల్లా), కోశాధికారిగా ఆర్.రామదేవశర్మ( రాజమండ్రి-తూర్పు గోదావరిజిల్లా)ను ఫిబ్రవరి 21వతేదీన రాజమండ్రిలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అర్చక,పురోహిత విభాగం కన్వీనర్ మరియు పి.ఆర్ఓగాను బండారం సాయికృష్ణశర్మ(కొత్తపట్నం-ప్రకాశంజిల్లా),మహిళా విభాగం కన్వీనర్‌గా శ్రీమతి వాడరేవు వెంకట అలివేలు (తూర్పుగోదావరిజిల్లా) వారిని నామినేట్ చేసినట్లు ప్రకటించారు.

### శంకరశర్మ వర్గ కార్యవర్గం ఖబర్దార్ హెచ్చరిక !




### ఇదండి! మన రిజర్వేషన్ల విధానం : -

| | |
|---|---|
| యస్.టి : 6శాతం | స్పోర్ట్స్:క్యూ: 2శాతం |
| యస్.సి : 15శాతం | ఎక్స్ సర్వీస్ మెన్ : క్యూ-3శాతం |
| బి.సి -ఏ: 7శాతం | లేడీస్: క్యూ: - 33.3శాతం |
| బి.సి -బి: 10శాతం | మొత్తం: 94.3శాతం(రిజర్వుడు) |
| బి.సి-సి: 1శాతం | ఇపుడు మళ్ళీ కాపులకు -5శాతం |
| బి.సి-డి: 10శాతం | కాబట్టి మొత్తం 99.3శాతంపోగా |
| బి.సి-ఇ: 4శాతం | 0.7శాతం అంటే 100కి కనీసం |
| ఫిజికెల్లీ హ్యాండీక్యాఫెడ్:క్యూ: 3శాతం | ఒక్కపోస్ట్ ఓ.జి కి దక్కని పరిస్థితి. |



# వేదము- జ్ఞానఘనము

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

బ్రహ్మ అను శబ్దము నపుంసక లింగములో వున్నప్పుడు వేదము పరమాత్మ అని రెండు అర్థాలు సమానంగా వుండును. అంది పుంలింగమైనచో బ్రహ్మఅగును. అపుడు సృష్టి కనపడుచున్న పరమాత్మ అని అర్థం. అట్టి స్థితికే చతుర్ముఖ బ్రహ్మ అని పేరు. తల ఒకటే. నాలుగు వైపులా నాలుగు ముఖములు. అవి నాలుగు వేదాలు. వేదమనగా జ్ఞానము. జ్ఞానమనగా ఆత్మ. వీటికి బేధములు లేవు. ఆ జ్ఞానము యొక్క శరీరమే వేద శబ్దము అని అనుకోవచ్చు. ఎండమావులు నీటివలె కన్పడినట్లు పరమాత్మయే ప్రపంచం వలె కనపడుచున్నాడని వేదహృదయం. ఈ నిజరూపమును బాగుగా గ్రహించి ప్రచారము చేసినవాడు గౌడపాదాచార్యులవారు. గోవింద భగవద్పాదాచార్యులవారు. శంకర భగవద్ పాదాచార్యులవారు.

తైత్తిరీయ సంహితలో ఏడు కాండలలో మధ్యలో నున్న నాలుగవ కాండలో మధ్యలో నమక,చమకములున్నవి. మన హృదయము మన మధ్యలో వున్నట్లు అక్కడ మధ్యలో వున్నవి. ఈ నమక చమకములను రుద్రాధ్యాయము అని అందురు. రుద్రైకాదశి అందురు.ఇందులో పరమాత్మ (పరమేశ్వరుడు) కుక్కల రూపములోను,దొంగల రూపంలోనూ,మేల రూపంలోనూ,పక్షుల రూపంలోనూ,వృక్షముల రూపంలోనూ వున్నాడని అట్టి పరమేశ్వరుడి నమకములో నమస్కారము చెప్పును. కాబట్టి అద్వైత భావన అనునది కేవలం ఉపనిషత్తులలోనే వున్నది. సంహితలలో లేదు. అని అల్పజ్ఞులు ప్రచారము చేయుచుందురు.నమకము సంహితలోనిదే కదా! చమకములో ఇంకా గొప్ప అర్థం వున్నది. నా శరీరము,నా ఎముకలు,నా ప్రక్క ఎముకలు నా వైభవము,నా పెత్తనము,నా గొప్పతనము అన్నీ కూడా పరమాత్మకు వినియోగపడును గాక! అని సర్వపూర్ణాహుతి వున్నది. ఎంత బీదవాడైనా పిడికెడు మట్టిగాని ఒక గుండ్రాయి గాని అతని స్వత్వంలో వుండవచ్చును.అని కూడా (ఆశ్మతమే,మృతికాశమే) యజ్ఞమనకు వినియోగపడు గాక! అనగా పరమాత్మ జ్ఞాన సాక్షాత్కామునకై వినియోగపడుగాక అని అర్థము వచ్చును. నా ప్రాణము యజ్ఞము కొరకే. నా అపానము యజ్ఞము కొరకే,నా వ్యాన వాయువు యజ్ఞము కొరకే. చివరకు నా యజ్ఞము కూడా యజ్ఞము కొరకే(యజ్ఞోయజ్ఞేన కల్పతాం) అని చెప్తుతున్నది. చివరిలోని ఏకాతమే అనువాకమునకు గౌతమ ధర్మసూత్రములో చెప్పిన అష్టాచత్వారిం శత్ (48) సంస్కారములని భావము వచ్చునట్లుగా ఆ అనువాకములో ఆసంఖ్యవద్ద వేదము ఆపెను. ఆ సంస్కారములన్నియు పరమాత్మ సాక్షాత్కారమును జ్ఞానయజ్ఞమునకే ఉపయోగపడు గాక అని తార్పర్యము. ప్రఖ్యాత గాయత్రి మంత్రం కూడా ఓం= పరమాత్మ,భు:= భూగోళ స్వరూపము.ఓం= పరమాత్మ,భువ:= భూగోళము యొక్క ఆకర్షణ ఉన్నంతమేర పరమాత్మ స్వరూపము. ఓం= పరమాత్మయే,స్వ:= భూగోళము యొక్కయు.ఏగోళము యొక్క ఆకర్షణ లేని ప్రదేశమంతయూ పరమాత్మయే అని పరమాత్మ స్వరూపమే అని చెప్తుతున్నది.

**ధర్మసందేహాలకు సమాధానం:-** *అన్నవరం సత్యనారాయణ;లాంగ్స్‌యేజిల్స్*

*ప్రశ్న: ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ గురు శుక్ర శనిభ్యస్య రాఘువే కేతవే నమ: అని ఉచ్చరిస్తున ఆవిధంగా లేదు. కారణం కోరుచున్నాను.*

**సమాధానం:** ఆ శ్లోకంలోని క్రమము మన వ్యవహారంలోని ఆదివారం,సోమవారం మొదలగు క్రమము ఒక్కటే. బేధం లేదు. దశాంతర్దశలలో క్రమం వేరే. ఇన,శశి,కుజ,రాహు,జీవ,మందజ్ఞ,కేతు,శుక్ర అనే పద్ధతిలో దశలు ఈ క్రమములో వచ్చును. ఎందుకు వస్తాయి? దశలు ఆ క్రమములో వస్తాయి. ఎందుకు రావలెనని అనకూడదు. అర్చనలో మధ్యేవర్తుల మండలం ఆది త్యాయ అని సూర్యుని ఆధారంగా చేసుకుని సూర్యునికి ఏగ్రహము ఏ దిక్కున ఉన్నదో అట్లు అర్చన చేయవలెనని ఋషుము.ఆకాశంలో దిక్కుతోచదు.కానీ ఆర్షదృష్టిని కనిపెట్టి సూర్యునికి ఆజ్ఞేయము నందు చంద్రుడు(భూమి) ఉన్నారని భావము. కానీ అవి శాశ్వతముగా వుండవు. ఒకదాని చుట్టూ ఒకటి తిరుగుతూ వుండును. కనుక అవి శాశ్వత దిక్కులు కావు.అర్చనలో మనము అట్టా త్రిప్పలేము. కనుక ఆ విధముగా వుంచి అర్చించవలెనని భావము.ఇట్లు అర్చనా క్రమము వేరు. వ్యవహారక క్రమము వేరు.దశాంతర్దశల క్రమము వేరు. సౌరమండలం గ్రహములు పుట్టినప్పటి(దానికి కాలబిందువు లేదు,ఎప్పటికి వుండునో) క్రమము వేరు.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:.......................................................................

ఊరు:.......................................................................

మీప్రశ్న:...................................................................

..............................................................................

..............................................................................

పంపినవారి సంతకము.


# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

**వార్తలు**




బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవల్లి పిలుపునిచ్చారు. బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వతేదీన స్థానిక ఆంధ్రకేసరి విద్యాకేంద్రంలో ఏర్పాటైన సంక్షేమ పథకాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. **భారతీపథకం పేరుతో ఇంటర్,డిగ్రీ,ఇంజనీరింగ్ కోర్సులు చదువుతున్న 9వేల 611మంది విద్యార్ధులకు 25కోట్లరూపాయల ఆర్ధిక ప్రోత్సాహాన్ని వారి వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేశా మని, మార్చి నెలాఖరులోగా మరో విడత ప్రోత్సాహక నగదు జమ చేస్తామన్నారు.** బ్యాంకు పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. చాణిక్య పథకం ద్వారా ఉపాధి సంబంధమైన చిన్న స్థాయి పరిశ్రమలు నెలకొల్పేవారికి రూ.2లక్షల వరకు ఆర్ధిక సహాయం చేస్తామన్నారు.భారీ ప్రాజెక్టులను నిర్వహించేవారికి రూ.2కోట్ల వరకు అందజేస్తామన్నారు. బీదరికంతో జీవించే బ్రాహ్మణులను ఆదుకోవడంతో పాటు 50ఏళ్ళు పైబడినవారికి ఉచిత హెల్త్ ఇన్సూరెన్సు సదుపాయాన్ని కూడా కల్పిస్తామన్నారు. వీరికి సంబంధించి ఒక వారంలోగా వివరాలు వెల్లడిస్తామన్నారు. భార్గవ మ్యాచింగ్ స్కీం వేరట కమ్యూనిటీ హాళ్ళు,వృద్ధాశ్రమాలు న్విహించేవారికి రూ.4లక్షల వరకు అందజేస్తాన్నారు. ఆరామక్షేత్రాలు,కళ్యాణమండపాలు నిర్మించే బ్రాహ్మణ సంఘాలు ముందువారు ఎంత ఖర్చు పెడితే అంతేమొత్తం కార్పోరేషన్ మ్యాచింగ్ గ్రాంటుగా ఇస్తుదన్నారు. 13జిల్లాల్లో బ్రాహ్మణుల స్థితి గతుల జనాభాపై 3నెలల్లో నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్లో కనీసం రూ.300కోట్లు కేటాయించాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మసేవా సమితి అధ్యక్షులు సి.వి.యల్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి ధేనువకొండ వెంకట సుబ్బయ్య,మాజీ అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రదేవాదాయ శాఖ హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు ప్రకాశం,గుంటూరు జిల్లాల సమన్వయ కర్త ఆలూరు వెంకట రమణారావు,రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ అధ్యక్షురాలు కె.కుసుమకుమారి,చీమలమర్రి వెంకట సుబ్బారావు, భీమశంకరశాస్త్రి,మహంకాళి వెంకట శేషయ్య,చుండి బాలాజీ,అక్కరాజు కామేష్ తదితరులు హాజరయ్యారు.








జే.యన్.యులో అబ్దుల్ గంజ్‌గురు కు ఉరికి విమర్శిస్తూ,భారతదేశం డౌన్ డౌన్ అని నినాదం చేసి,పాకిస్తాన్ జిందాబాద్ అని నినాదాలు చేసిన విద్యార్థులెవ్వరికీ తమ సంస్థల్లో ఉద్యోగాలివ్వమని మన దేశంలో ప్రసిద్ధి చెందిన రెండు సంస్థలు ప్రకటించడం సంతోషదాయకం. అభినందనీయం.

శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:

**శ్రీ అనంతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**ఉత్తరభారత (కాశీ,బదరి) యాత్ర** - తేదీ 2-5-2016 నుండి 28-5-2016 వరకు


**ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.**

**యాత్రాస్థలములు:** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాథ్, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జి రూ.18,700/-**

<u>సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.</u> కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. **వ్యవస్థాపకులు:**- డి.విజయేంద్ర చార్య, ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, సెల్:**09440702447, 9866305191**

**సూచన: నేపాల్ (ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఏప్రిల్ 11 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జి రూ.14,500/-**

# హ్యూస్టన్ లో "అసమాన అనసూయ" పుస్తకావిష్కరణ





**అమెరికా:** తెలుగు తిథుల ప్రకారం నూరు సంవత్సరాల వయసులో అడుగు పెడుతున్న జానపదగాన సామ్రాగ్ని, భావగీతాల ఆధ్యురాలు,దక్షిణ భారత దేశంలో తొలి సంగీత దర్శకురాలు, కళా ప్రపూర్ణ డా॥ అవసరాల అనసూయ దేవి తన 90ఏళ్ళ వ్యక్తిగత జీవితాన్ని అఖండ మైన జ్ఞాపకశక్తితో ఇటీవలే తన ఆత్మకథ భావితరాల కోసం రచించారు."అసమాన అనసూయ" (నాగురించి నేనే) అనే పేరిట తమ 60వ ప్రచురుణగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు ఇటీవల వెలువరించారు. ఆ అపురూప గ్రంథం స్వయాన అనసూయగారే ప్రధాన అతిధిగా ఆమె కుటుంబ సభ్యులు,అభిమానుల సమక్షంలో అమెరికాలో తొలిసారిగా ఫిబ్రవరి 20వతేదీన దిగ్విజయంగా ఆవిష్కరింపబడింది. హ్యూష్టన్ సాహజతీలోకం వారి 67వ "నెలనెల తెలుగు వెన్నెల"గా రూపొందించబడిన ఈ కార్యక్రమానికి నగరంలోని సాహిత్య అభిమానులు స్ధానిక తెలుగు సంస్కృతిక కమిటి నిర్వాహక బృదం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఇరుకూరి సత్యదేవ్ నిర్వహణలో ముందుగా చిన్నారులు "సంహిత పొన్నవల్లి లాస్య ధూళిపాళ అనసూయగారు 1935లో రాగం కట్టిన దేవులపల్లివారి "జయ జయ ప్రియభారతి జనయిత్రి"అను పాటను ఆమె సమక్షంలోనే చక్కగా పాడి ఆవిడ ఆశీస్సులు అందుకున్నారు.తర్వాత చిన్నారి శ్రీయ పెంద్యాల సృజనాత్మక ఆంగ్ల కవిత దెక్షిణితో ప్రారంభమైన ఈ కార్యక్రమం నాగ అంబటిపూడి, సుమన నూతలపాటి,కరుణాకర్ చోడవరపు స్వీయ కవితా పఠనం,ఉమాభారతి కోసూరి అనసూయమ్మ మీద వ్రాసిన ప్రత్యేక కవిత మరియు ప్రసంగం,పద్మశ్రీ ముత్యాల ఆత్మీయ ప్రసంగం అనసూయను ప్రశంసిస్తూ ఆహోబిళ వర్ఝుల మురళీ మధురమైన స్వీయ కవితాలాపన సభకు వన్నె తెచ్చాయి.

గ్రంథపరిచయ సభని మధుపెమ్మరాజు నిర్వహించగా సాయి రాచకొండ, సురేష్ పిల్లుట్ల,దీప్తి పెంద్యాల అసమాన అనసూయ గ్రంథంలోని ముఖ్య విషయాలని ఎంతో ప్రతిభావంతంగా సమీక్షించి ఆ పుస్తకం చారిత్రక ప్రాధాన్యతనువివరించారు.తన ఆత్మకథలో పాఠకులకి గత 90ఏళ్ళ సామాజిక,సాంస్కృతిక భావగీతాల సినీ సంగీతాల పుట్టుక నుంచి ఈనాటి వరకు సాధించిన ప్రగతిని అందులో తన పాత్రని తేదీలు,ఫోటోలతో సహా కళ్ళకు కట్టినట్లు అనసూయ వివరించి యెనలేని సేవ చేసారని సభకులు అభిప్రాయపడ్డాంభీ సందర్భంగా రామ్ చెర్వు ప్రత్యేకంగా అనసూయ జీవిత ప్రస్థానంమీద రూపొందించిన వీడియో ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జరిగిన గ్రంథావిష్కరణ సభను ఒంగూరి చిట్టెన్‌రాజు తనదైన శైలిలో ఆహ్లాదంగా నిర్వహించారు.గ్రంథావిష్కరణ మహోత్సవానికి కళాప్రపూర్ణ అనసూయదేవిని ఆమె కుమార్తెలు సుప్రసిద్ధ నర్తకి పద్మపాప,సీత (టెలివిజన్ ప్రొడ్యూసర్,మద్రాసు),కమల(వాషింగ్టన్,డి.సి),కుమారుడు కృష్ణగిరిలని వేదిక మీదికి ఆహ్వానించాఅనసూయ గ్రంథాన్ని ఆవిష్కరించి మొదటి ప్రతులని రత్నపాపకి,ఇతర కుటుంబ సభ్యులని అందజేసి,వెన్నెల నిర్వాహకులు చిలుకూరి సత్యదేవ్ మధుపెమ్మరాజు,సాయి రాచకొండ,సురేష్ పిల్లుట్ల,దీప్తి మరియు శ్రీనివాస్ పెంద్యాల తెలుగు సాంస్కృతిక నిర్వాహకులు అర్జున్ ఘట్టమనేని (అధ్యక్షులు) ఉషారంగరాజు,బ్రహ్మవెరివీర,మాధవీ ఆకారపు,రాజు పసల,శాంత సువర్ణ(ట్రష్టీ)లకు ప్రతులను బహుకరించారు.ఈ సందర్భంగా అనసూయ,చెల్లెలు సీత మొదటిసారి అమెరికా వచ్చినపుడు వారితో పాడించి తను స్వర్గీయ అనిల్ ఉమార్ ప్రొడ్యూసర్లగా అమెరికాలో రికార్డు చేయబడిన మొట్టమొదటి గ్రాంఫోన్ రికార్డు మన పల్లెపదాలు జానపద గేయాల యల్.పి వివరాలను గుర్తు చేసుకుని ఆ సి.డి ఈనాడు అందరికీ అందుబాటులోని తెస్తున్నట్లుగా వంగూరి చిట్టెంరాజుప్రకటించారు.ఈ పుస్తకం నవోదయ,హైదరాబాద్,ఫోన్ 040-24652387,తెలుగు బుక్ హౌస్,ఫోన్: 9247446497,సాయి వెంకట రమణ బుక్ డిస్టిబ్యూటర్,ఫోన్:9676799500 తెప్పించుకోవచ్చు.

**త్రిపురాంతకంలో మహాశివరాత్రి సందర్భంగా "యజ్ఞోపవీతం" పత్రికకు అందిన విరాళాలు!**

**శ్రీయం.వి.నరసింహమూర్తి,శ్రీకాకుళం,రూ.285-00**
**శ్రీకె.ఆదిశేషగిరిరావు,కోయలకుంట,రూ.1070-00**
**శ్రీటి.శ్రీరామకామేశ్వరరావు,రాయచోర్,రూ.200-00**
**శ్రీయన్.భానుమూర్తి,విజయవాడ,రూ.760-00**
**శ్రీఆర్.వి.శివకుమార్,కొత్తపల్లి,రూ.100-00**
**శ్రీకె.సాంబశివరావు,విజయవాడ,రూ.638-00**
**శ్రీతెన్నేటి నరసింహమూర్తి,విజయనగరం.రూ.1048-00**
**శ్రీవి.కృష్ణ మూర్తి,ఆలూరు,నెల్లూరుజిల్లా రూ.500/-**
**శ్రీపి.రాధాకృష్ణ,కరీంనగర్,రూ.1160/-**
**శ్రీపడకండ్ల శ్రీహరిరావు,శ్రీమతిలలితమ్మ,మార్కాపురం,రూ.4000/-**

## మహిళలతో ఆలయ కమిటి-ఆదర్శంగా నిలిచిన సింగుపాలెం ఆలయం.

ఫిబ్రవరి16,కేవలం మహిళలతోనే ఒక ఆలయ కమిటీ ఏర్పాటైతే ఎలా వుంటుంది? ఆదర్శవంతంగా వుంటుందంటున్నారు.గుంటూరు జిల్లా రేపల్లె మండలం సింగుపాలెం గ్రామ మహిళలు సింగుపాలెం గ్రామములోని శ్రీసీతారామస్వామి ఆలయానికి ఆరుగురు మహిళలతో ఒక కమిటీని దేవాదాయశాఖ కమీషనర్ వై.వి.అనూరాధ జనవరి 22న నియమించారు. ఈ గ్రామానికి చెందిన విశాలాక్షి,కొల్లి జయశ్రీ,సజ్జా అపర్ణా,యార్లగడ్డ పారిజాతం,సముద్రాల రాజకుమారి,యార్లగడ్డ రమాదేవిలతో ఆలయ కమిటీని నియమించారు. ఈ కమిటీ గ్రామంలోని మహిళలందరి సహకారంతో ఆలయ పూజారికి వసతి గృహాన్ని నిర్మించి ఇవ్వడమే కాకుండా,రోజూ ఆలయంలో పూజలతో పాటు, సహస్రనామ పారాయణం కొనసాగిస్తున్నారు.మహిళా భక్తమండలిని ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.కేవలం మహిళలతో కమిటీ వేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా వుండేలా చర్యలు తీసుకున్న దేవాదాయ కమీషనర్ అనూ రాధకు ఏ.పి.అర్చక సమాఖ్య అభినందనలు తెలియజేసింది.


## దేవాలయ వార్తలు

### శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి స్వయం ప్రతిపత్తి


కర్నూలు జిల్లా మంత్రాల యంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి కీలక మినహాయింపు ఇస్తూ దేవాదాయశాఖ నిర్ణ యం తీసుకున్నది. ఇప్పటివరకు ఈ మఠం దేవాదాయ శాఖ చట్టంలో 6(ఏ) విభాగం లో వున్నది. తాజాగా ఆ కేటగిరి నుంచి సాధా రణ విభాగంలోకి మారుస్తూ ఫిబ్రవరి 17వ తేదీన ఉత్తర్వులు వెలువడ్డాయి. తాజా నిర్ణ యంతో ఈ మఠానికి స్వయం ప్రతిపత్తి కల్పించినట్లయ్యిందని అభిప్రాయాలు వ్యక్తమ వు తున్నాయి.

## అన్నవరం ప్రధాన రహదారిపై వ్రత పురోహితులు "మౌనర్యాలి"

ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఫిబ్రవరి 5వతేదీన జరిగిన **"డయల్ యువర్ ఈ.ఓ"** అను కార్యక్రమంలో ఒక భక్తుడు చేసిన ఫిర్యాదు మేరకు ఆ సమయంలో వ్రత పురోహితులపై ఈ.ఓ. చేసిన అనుచిత వ్యాఖ్యలు చిలికి చిలికి గాలి వానలా తయారయ్యింది. ఫిబ్రవరి 4వతేదీన వ్రత పురోహితులు అన్నవరం ప్రధాన రహదారిపై ప్లకార్డులను పట్టుకుని**"మౌనర్యాలి"**ని నిర్వహించారు. బ్రాహ్మణ జాతినే అవమాన పర్చే విధంగా ఈ.ఓ.తీరుందని దీనిపై ఉ న్నతాధి కారులు జోక్యంచేసుకుని ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ఏడాది పెంపుదల చేసిన విధంగా వ్రతాల టిక్కెట్లపై 30శాతం కమీషన్ తమకు చెల్లించాలని తదితర అంశాలతో కూడిన ఫ్లెక్సీ బోర్డులను చేతపట్టి స్వామివారి వైకుంఠ మహాద్వారం నుండి పాత బస్టాండ్ రైల్వేస్టేషన్ రోడ్డు వరకు **"మౌనర్యాలి"** నిర్వహించారు. ఈ కార్యక్రమములో వ్రత పురోహితసంఘం అధ్యక్షులు కర్రి సూర్యనారాయణ(నాని),కర్రి వైకుంఠ రావు, ముత్తా సత్యనారాయణ,నాగాభట్ల కామేశ్వర శర్మ,రాయప్రోలు్ద తదితర పురోహితులు పాల్గొన్నారు.





## క్రీస్తు తమిళనాడుకు చెందిన హిందువు!



క్రీస్తు అసలు పేరు కేశయోక్రిష్ణజ క్రైస్తవం1హిందూ మతంలో భాగ మే. ఇదంతా వీర సావర్కర్ సోదరుని పుస్తకంలో ప్రచురితం. ఏసుక్రీస్తు తమిళ హిందూ కుటుంబంలో జన్మిం చారు. కాశ్మీర్‌లో సమాధి స్థితిని పొం దారు. ఆయన స్థాపించిన క్రైస్తవ మతం హిందూ ధర్మంలో అంతర్భా గం. వినడానికి విచిత్రంగా, అసాధారణంగా ఉన్నా, ఇలాంటి విశేషాలెన్నింటినో గణేశ్ సావర్కర్ గ్రంథం క్రీస్తు పరిచయంలో చూడవచ్చు. గణేశ్ వీర సావర్కర్ సోదరుడు స్వాతంత్ర్యానికి పూర్వం వెలువడిన ఈ గ్రంథాన్ని ఇప్పుడు పునర్ముద్రించారు. వీర సావర్కర్ వర్ధంతి రోజు ఆయన **ఫిబ్రవరి 26న ఆవిష్కరింప బడింది.** క్రీస్తు పరిచయం సాగుతుంది.ఉదాహరణకు- **శిలువ వేయబడిన స్థితిలోని క్రీస్తును ఎసెన్ తెగకు చెందినవాడు. హిమాలయాల్లో దొరికే ఔషధాలు, మూలి కల సాయంతో బ్రతికించారని,ఈ మరాఠి పుస్తకంలో గణేశ్ పేర్కొన్నారు.** అంతేకాదు, **క్రీస్తు అసలు పేరు కేశ యో క్రిష్ణఅని, జన్మతా విశ్వకర్మబ్రాహ్మణుడు.** తమిళం మాతృభాష అని వివరించారు. క్రీస్తు రూపం గురించిన వివరాలను గణేశ్ అందించారు. పాల స్తీనా,అరబ్ దేశాలుగా ఇపుడు పిలుస్తున్న ప్రాంతాలు ఒకనాడు హిందూ భూభాగంలోనే ఉండేవని..క్రీస్తు భారతదేశాన్ని సందర్శించి,యోగాను అభ్యసించారని పేర్కొన్నారు.అయితే ఇలాంటి పుస్తకాలతో క్రైస్తవుల మత విశ్వాసాలు చెదిరి పోయే ప్రశ్న తలెత్తదని, బొంబాయి హెరిటేజ్ మ్యూజియం డైరెక్టర్, ప్రసిద్ధ మత బోధకు డు వార్నర్ డిసౌజా పేర్కొన్నారు.

# శ్రీ ఐ.వై.ఆర్.కృష్ణారావు- పరిచయం



**ఐ.**వై.ఆర్.ను మీరు పరిచయం చేయడమేమిటండి? మాకు తెలియదా? అని మీరు అనుకోవచ్చు. అయితే గోగుల్ సర్చ్‌లో లేని విషయాలు కూడా మేము వారి సోదరులు శ్రీఇప్పగుంట మల్లికార్జునరావుగారి ద్వారా సేకరించిన విషయాలు మా పాఠకులకు అందజేస్తున్నాము.

**పూర్తి పేరు: ఇప్పగుంట యశోధర రామకృష్ణారావు,**

**తల్లితండ్రుల పేర్లు:** ఇప్పగుంట భుజంగరావు,జననం: 20-5-1910-మరణం:21-2-2004.
శ్రీమతి సరస్వతి,జననం:20-8-1920-మరణం:27-9-2010.

తండ్రిగారు 1951 నుండి 1970 వరకు ప్రకాశంజిల్లా కొండేపి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేశారు. 1970లో వీరు పదవీవిరమణ చేశారు. వీరికి ఐదు మంది కుమారులు,ఒక కుమార్తె.

**మొదటివారు:** మల్లికార్జునరావు (రిటైర్డ్ హెడ్‌మాస్టర్),జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,కందుకూరు,ప్రకాశంజిల్లా. మీరు ఇటీవల రచనలు చేస్తున్నారు. ఇంగ్లీషు మరియు తెలుగులో ఆకాశవాణి,విజయవాడలో పలు కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇమ్మార్టల్స్‌అను పేరుతో ఇటీవల ఎమెస్కో పబ్లికేషన్స్‌వారు ప్రచురించారు.

**రెండవ వారు :**కస్యపరావు,(రిటైర్డ్ హెడ్‌మాస్టర్),జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఇప్పగుంట,ప్రకాశంజిల్లా.

**మూడవ వారు:** యశోధర రామకృష్ణారావు,ఐ.ఏ.యస్. 2016-జనవరి 31వతేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యకార్యదర్శిగా పదవీవిరమణ చేశారు.

**నాల్గవవారు:** రావినూతల లక్ష్మీ,భర్త: రావినూతల రాధాకృష్ణ,హైదరాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేసారు.

**ఐదవవారు :**శ్రీకర్‌రావు,మీరట్‌లోని కార్పొరేషన్ బ్యాంకు జోనల్ మేనేజరుగా పనిచేస్తున్నారు.

**ఆరవవారు:** జయకరరావు, హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీలో పనిచేస్తున్నారు.

**కృష్ణారావుగారి విద్య-ఉద్యోగం:** ప్రాథమిక,ఉన్నత విద్యను ప్రకాశంజిల్లాలోని కొండపి పాఠశాలలో చదివారు. ఇంటర్ కందుకూరులోని ఆర్.ఆర్.ఆర్.ప్రభుత్వ కళాశాలలో చదివారు. బి.ఏ.,డిగ్రీని కర్నూలులోని సిల్వర్‌జూబ్లీ కళాశాలలో చదివారు. యమ్.ఏ.,-ఎకనామిక్స్, అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో చదివారు ఐ.ఏ.యస్ 1979లో సెలెక్ట్ అయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసి మంచిపేరు సంపాదించారు. తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య కార్యదర్శిగా వీరు వీరి స్వగ్రామమైన ప్రకాశంజిల్లాలోని **చవటపాలెంను దత్తతగా** తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి చేశారు. ఈ గ్రామంలోని శ్రీరామదేవాలయంను పునరుద్ధరించారు. వీరికి ఇరువురు సంతానం. **కుమార్తె:** స్రవంతి,యం.యస్., యు.యస్.ఏలో చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు**కుమారుడు:**కౌసిక్- యం.యస్.యు.యస్.ఏలో చేసి,యు.యస్.ఏలో పనిచేస్తున్నారు.

## బ్రాహ్మణుల్లో రాజకీయ చైతన్యం రావాలి!



రాష్ట్రంలో బ్రాహ్మణుల సంఖ్య ఎక్కువగా ఉన్న రాజకీయ చైతన్యం లేక వెనుకబడ్డారని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు పిలుపు నిచ్చారు. కర్నూలుజిల్లాఅలోని తరుమలనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 17వతేదీన ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం ఉంటే దేనినైనా సాధించుకోవచ్చునని ఆయన పేర్కొన్నాడు. బ్రాహ్మణులు,వైశ్యుల,ముస్లీములు లేని పట్టణమంటూ ఏదీ లేదన్నారు. ఈ మూడు వర్గాలు కలిస్తే రాజకీయంగా ఎంతో మార్పు వస్తుందని, ఒక్కత్రాటిపైకి వచ్చి రాష్ట్రంలో సీట్లసాధనకు పార్టీల మీద ఒత్తిడి తీసుకు రావాలన్నారు. ఆ వర్గాల కలయికతో వేదిక ఏర్పాటుచేస్తే తాను వచ్చేందుకు సిద్ధమన్నారు. అర్చకులు తమ సమస్యలను హక్కుగా భావించి పొందాలని పేర్కొన్నారు,ఆచార వ్యవహారలతో మడికట్టుకుని కూర్చుంటే ఉనికే ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రయంలో ఆర్డీఓ ఓబులరెడ్డి,తహశీల్దార్ శ్రీనివాసరావు,బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీకాంత్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 2016వ సంవత్సర త్రిపురాంతక క్షేత్రంలో అన్నదానికి విరాళాలు భక్తిశ్రద్ధలతో సేకరించిన మా "ఆత్మీయుల" జాబితా.

శ్రీపి.వి.నరసింహం,నెల్లూరు -రూ.5,200-00
శ్రీపి.విజయకేశవరావు,కర్నూలు -రూ.5,130-00
శ్రీతంగిరాల సుబ్బశర్మ,చిత్తూరు -రూ.4,500-00
శ్రీ డా॥ జి.మురళీకృష్ణ,ఒంగోలు -రూ.2,650-00
శ్రీయం.వి.యస్.వి.రఘునాథరావు
,అర్ధవీడు -రూ.2,420-00
శ్రీశిరియపురాజు నారాయణరావు,
పులివెందుల,కడపజిల్లా -రూ.2,122-00
శ్రీఆర్.వెంకటేశ్వర్లు,టెక్కమల్,మెదక్-
రూ.1800-00
శ్రీపి.వి.నరసింహారావు,పెట్లూరు రూ.1200-00
శ్రీముప్పాళ్ళ శివప్రసాద్,నరసరావుపేట,రూ.1500/-
శ్రీమిన్నికంటి శ్రీనివాసరావు,మిన్నికల్లు రూ.1220/-
శ్రీఆలూరు వెంకట రామానుజేయరావు
సత్తెనపల్లె,గుంటూరుజిల్లా రూ.1,160/

శ్రీశ్రీడి.వి.నామారావు,విజయనగరం రూ.840-00
శ్రీయం.కృష్ణారావు,చండీఘర్,మహారాష్ట్ర,రూ.1010/-
శ్రీబి.సుబ్రహ్మణ్యశాస్త్రి,ఆర్.యం.పాడు- రూ.950/-
శ్రీపి.రమేష్‌బాబు,సి.కె.పురం,అనంతపురం-రూ.1000
శ్రీకె.పురుషోత్తం,పలమనేరు -రూ.1000/-
శ్రీయన్.యన్.యస్.సాయిసతీష్‌బాబు,కానాలరూ.500
శ్రీవేదాంతం వరదాచార్యులు,పేర్నమిట్ట రూ.1091/-
శ్రీవి.ఏ.యన్.మూర్తి,ముత్తుకేర్,నెలూలరు-రూ.600/-
శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ,హైదరాబాద్, రూ.1385/-
శ్రీమంత్రిప్రగడ సుబ్రహ్మణ్యం,విజయనగరం,రూ.500/-
శ్రీటొ.వి.శేషయ్య,మహబూబ్‌నగర్,రూ.500/-
శ్రీజె.సీతారామయ్య,మచిలీపట్నం,రూ.610/-
శ్రీసిహెచ్.డి.సుబ్రహ్మణ్యం,కొమ్ముచిక్కల,రూ.500/-
శ్రీకస్తూరి ఆనందరావు,హైదరాబాద్,రూ.390/-
శ్రీవాసిరాజు సత్యనారాయన,చెన్నయ్,రూ.1000/-




# శుభాకాంక్షలు!

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మా ఆత్మీయులు

గౌ॥ శ్రీ ఐ.వై.ఆర్ కృష్ణారావు గారికి మాహృదయపూర్వక శుభాకాంక్షలు!!

**చిల్లర వేంకట పవన్‌కుమార్,యం.సి.ఏ**
కార్యవర్గసభ్యులు:పి.జి.హెచ్ఇట్రస్ట్,బ్రాహ్మణ మహాసభ,
నెల్లూరు-524002,సెల్:9492424058.

**గుడ్లదొన వాసుదేవరావు,**
కార్యదర్శి:ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ సంఘము మరియు
అధ్యక్షులు:నెల్లూరుజిల్లా బ్రాహ్మణ సంఘాల సమాఖ్య
నెల్లూరు,సెల్:9848709424.

**శనగవరపు సత్యనారాయణ,**
అధ్యక్షులు:బ్రాహ్మణసేవా సంఘం,బాలాజీనగర్,
నెల్లూరు-524002,సెల్:9985684814.


**కుమ్మరగుంట వేంకట మోహన్**
కోశాధికారి: బ్రాహ్మణ సేవా సంఘము,బాలాజీనగర్,
నెల్లూరు-524002,సెల్:7875808777.

**రాళ్లపల్లి రామ సుబ్బారావు,**
విశ్రాంత తహశిల్దార్,ఉపాధ్యక్షులు: పి.జిహెచ్ ట్రస్టీ,
బ్రాహ్మణ మహాసభ,నెల్లూరు,సెల్:990878966.

**డా॥ చుండి నాగేశ్వరావు**
విశ్రాంతి హెూమియో మెడికల్ ఆఫీసర్,శ్రీలక్ష్మీ హెూమియో క్లినిక్
శ్రీనగర్ కాలని,నెల్లూరు-524005.

**యనమండ్రసాయిశ్రీధర్**
ఏ.సి.నగర్,నెల్లూరు-524002.సెల్:9849639168.

**వంకా శ్రీహరిప్రసాదరావు**
ఉపాధ్యక్షులు:బ్రాహ్మణసేవా సంఘము,యజ్ఞోపవీతం విలేకరి,
నెల్లూరు,-524002,సెల్:8019979039.



**ఉచ్చి భువనేశ్వర ప్రసాద్,**
17వ డివిజన్ కార్పోరేటర్,నగరపాలక సంస్థ,
ఉపాధ్యక్షులు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ
సంఘటన,నెల్లూరు.

**ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్,**
కోశాధికారి:ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం
నెల్లూరు-52402,సెల్:98486599.

**గోపీనాథం మల్లికార్జునశర్మ,**
వ్యవస్థాపకులు:శ్రీపార్వతీ సమేత కైలాసనాధస్వామి శివ
పంచాయతన క్షేత్రము,నరసింహులు కొండ,నెల్లూరుజిల్లా
సెల్:9441994729.


**మామిళ్లపల్లి కాంతారావు,**
కార్యదర్శి: బ్రాహ్మణ సేవా సంఘము,బాలాజీనగర్,
నెల్లూరు-524002,సెల్:9441246091.

**ఉదయగిరి సాయిప్రసాద్,**
ఎన్.జి.ఓ.కాలని,భక్తవత్సలనగర్,
నెల్లూరు-524003,సెల్:9866727035.

**పోలవరపు లక్ష్మీనరసింహారావు,**
విశ్రాంత సీనియర్ లెక్చరర్:డైట్ కళాశాల,
పల్లెపాడు,ఏ.సి.నగర్,నెల్లూరు-524002,సెల్:9866506405.

**గాలి రామసుబ్రహ్మణ్య శర్మ,**
విశ్రాంత ఏ.ఇ,ఇంటినెంబరు:27-3-642,3వ క్రాస్‌రోడ్,
బాలాజీనగర్,నెల్లూరు-524002,సెల్:8142231442.

**శ్రీసాయి ఆయిల్ ఏజన్సీస్,**
డిస్ట్రిబ్యూటర్స్:టోటల్ ఇంజన్ ఆయిల్ ఫ్లీట్‌గార్డ్ ఫిల్టర్స్,
ఇం.నె. 26-2-155,గాంధీనగర్‌రోడ్,వేదాయపాలెం,
నెల్లూరు-524004,సెల్:9949177899.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**1.క్షేత్రాలలో కేశములు యివ్వడం శాస్త్రమా?**

శాస్త్రంలో అన్నీ చెప్పబడి వుండవు. సరే! యిక క్షేత్రాలలో కేశఖండన విషయం భక్తికి మరియు సాంప్రదాయమునకు సంబంధించిన విషయం. పురుషులు కేశఖండన క్షేత్రములలో చేయించుకొను విషయంలో స్థల పురాణాన్ని అనుసరించి వచ్చింది. ఇది వేంకటేశ్వర స్వామి క్షేత్రము నందు స్థలపురాణంగా ప్రారంభింప బడినది. ఇంకా ఇతర క్షేత్రాలలో కూడా మొక్కుబడుల రూపంగా దేవతాఆరాధనలతో ప్రారంభం అయిన సంప్రదాయం. యిది ఎలా విస్తరించి యితర దేవాలయములకు, యితర దేవతలకు పాకింది అనే విషయం 1980 నుండి అందరూ చూస్తునే వున్నారు. కావున దీనిని గూర్చి చర్చ అనవసరం. ఇక ఆడవాళ్ళు తలనీలాలు యివ్వడం అనేది కేవలం భక్తికి సంబంధించిన విషయమే కానీ శాస్త్రము, ఆచారము సంప్రదాయములకు సంబంధించిన విషయం కాదు. విరుద్ధం కూడా.

**2.కర్టెన్స్‌మీద, డోర్స్ మీద దేవుడు బొమ్మలు వేయవచ్చు?**

వేయకూడదు. కారణం దేవుని బొమ్మలు, చిత్రపటములు మనలో దైవ చింతన పెంచేందుకు ఉపయోగించాలి. వాటిని మన యింటి అలంకరణ కోసం అన్నట్లుగా ఉపయోగించకూడదు. అంతేకాక గుమ్మాల దగ్గర రాకపోకలు జరిగే సందర్భములో మన పాదములు లేదా మన శరీరం ఆ తలుపుకు తగలితే దోషం అవుతుంది. అందు వలన తలుపులు, కర్టెన్స్ మీద దేవుని బొమ్మలు వేయుట శ్రేయస్కరం కాదు. దేవుని రూపాలు స్థిరంగా వుండాలి కానీ, చంచలంగా వుండరాదు.

**3.వివాహం చేసి వధువును శుక్రవారం అప్పగించడం శాస్త్ర విరుద్ధమా?**

అప్పగింతలు అనే కార్యక్రమం శాస్త్రమునకు సంబంధించినది కాదు. వైదిక సాంప్రదాయం కూడా కాదు. అయితే దీన్ని ప్రాంతాల వారీగా వేడుక కోసం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఒక్కోక్క ప్రాంతం వారు ఒక్కో ఆచారం చెబుతున్నారు. అయితే పిల్లవాడికి కన్యాధానం చేసేసిన తర్వాత ఆ పిల్లా,పిల్లవాడికి స్వంతం.అలాంటప్పుడు మరల అప్పగించడానికి ఆ పిల్ల పుట్టింటికి వారికి హక్కు ఏముంటుంది. దానం చేసిన వస్తువును మరల వెనక్కి తీసుకోకూడదు కదా! మరి కన్యాదానం చేసిన పిల్లను మరల పుట్టింటి వారు వెనక్కి తీసుకుని వారికి అప్పగించడం అంటే అది శాస్త్రం ఒప్పుకోదు. అందుకోసమే ఈ అప్పగింతలు అనే కార్యమునకు మంత్ర సంబంధం కూడా లేదు. అలాంటప్పుడు శుక్రవారం అప్పగింతలు అనే చర్చ అపహాస్యమునకు దారి. యిక కన్యాదానం చేయు విషయంలో శాస్త్రం శుక్రవారంనాడు మంచిదే అని చెబుతుంది. కావున వివాహ సంబంధ

మయిన ప్రతి కార్యము శుక్రవారం చేసుకోవడం విశేషం. నేటి సమాజంలో శుక్రవారం పసుపు, కుంకుమ పెట్టే విషయంగా కూడా చాలా అభ్యంతరాలు చెబుతున్నాయి. అది శాస్త్ర విరుద్ధం. శుక్రవారం వివాహ సంబంధమయిన ప్రతిపనీ విశేషమయినదే.

**4.దత్తత విషయంలో ధర్మాలు తెలపండి. ఆడవారిని దత్తత తీసుకోవచ్చా?**

మంత్ర పూర్వకంగా ఆడపిల్లను దత్తత తీసుకోవడం అనేది లేదు. కేవలం సగోత్ర కన్యను దత్తత అనే భావనతో పెంచుకోవచ్చు. అలా పెంచుకోవచ్చు. అలా పెంచుకోవడానికి అన్యగోత్ర కన్య పనికిరాదు. మగపిల్లవానిని దత్తత తెచ్చుకొనే విషయంలో జ్ఞాతులతో పిల్లలకు ప్రాధాన్యం వున్నది. తర్వాత సగోత్రజులకు ప్రాముఖ్యం. దౌహిత్రుని, భాగినేయుని, మాతృభగినీ, పుత్రుని దత్తత చేసుకొనవలెను. ఒక కుమారుడుగా పుట్టిన వానిని, జ్యేష్ఠుడుగా పుట్టిన వానిని దత్తత తీసుకొనరాదు. వేరే గోత్ర కన్యకను కూడా అమంత్రకంగా తెచ్చి పెంచుకోవచ్చు.

**5.పుష్కరాలలో 12 రోజులే పితృశ్రాద్ధ కర్మలు నిర్వహించుట విశేషమా?**

పుష్కరాలు 12 రోజులలో పితృశ్రాద్ధం నిర్వహించడం విశేషం. పుష్కరుడు ఆ సంవత్సరకాలం అంతా అనగా మరల పుష్కరాలు వేరేనదికి ప్రారంభం అయ్యేంతవరకు కూడా ఆ నది మీదనే వుంటాడు. కావున ఆ సంవత్సరకాలంలో ఏ రోజునయినా అపరార్హకాలంలో చేయు పితృకార్యం పుష్కరాలలో చేసిన ఫలితాన్ని యిస్తుంది. ఆ నదీ తీరంలో పితృకార్యం చేయాలి. అలాగే అపరాహ్న కాలం ఆ నదిలో చేయు స్నానం పుష్కరస్నానం ఫలితాన్నియిస్తుంది. పుష్కరాలు ప్రారంభమైన 12 రోజులు కూడా ఆ నదిలో ప్రతి నిమిషం విశేషం అయినదే. పురాణాలు ఆధారంగా **"పుష్కరుడు"** అనే వారు ఒక నదిలో ప్రవేశించినది మొదలు ఆ సంవత్సరం అంతా ఆ నదిలోనే వుంటారు. అందువలన మరల వేరొక నదీ పుష్కరాలు ప్రారంభం అయ్యే వరకు అపరాహ్ణ కాలంలో పుష్కరం నదీ తీరంలో చేస్తే పుష్కరాలు 12 రోజులు చేసిన విశేషం వస్తుంది. ఉదాహరణకు **మేషే గంగా వృషేరేవా** అని కదా! మేషంలో గురువు ప్రవేశించిన 12 రోజులు ఏ సమయంలో గంగా స్నానం చేసినా అది పుష్కర స్నానం చేసినట్లు గురువు ఒకసారి వృషభంలో ప్రవేశించే లోపుగా సంవత్సర కాలంలో ఆ అపరాహ్ణ సమయము చేయు స్నానం ఆబ్దీకం పుష్కరం 12 రోజులు చేయు ఫలితాన్నే చూపుతాయి.

**మిగతా ప్రక్కపేజీలో . . .**

22వ పేజీ తరువాయి . . .

అలాగే మిగిలిన నదుల విషయంలో కూడా పుష్కరుడు ఆ రీతిగా బ్రహ్మనుండి వరం పొందినట్లుగా పెద్దలు చేబుతారు. అందువలన శారీరక ధర్మం దృష్ట్యా ఒకవేళ పుష్కరాలు 12 రోజులు వెళ్ళలేని వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవచ్చును.

**6.సంవత్సర సూతకంలో దానాలు చేయవచ్చు?**

చేయాలి. పుణ్యకార్యాలు చేయాలి. అందుకే**పదకొండవ రోజున దశ దానాలు షోడక దానాలు చేస్తారు. సంత్సరం లోపు కన్యాదానం విశేషం అని చెప్పారు కదా!**

**7.అయ్యా! మా వీధిలో ఎవరైనా కాలం చేస్తే మాకు ఉండే నిబంధనలు ఏమిటి? దేవాలయ నిబంధనలు ఏమిటి?**

మీ వీధిలో ఎవరైనా కాలం చేస్తే వారి పార్థివదేహం తీసుకు వెళ్ళేవరకు మీ ఇంట పూజ, వంట, భోజనాధికములు నిషేధము. ఒకవేళ మీ ఇంట దేవతార్చన వుంటే అనివార్య కారణాల వలన ఆ పార్థివ దేహం వారు ఆ రోజంతా తీసుకువెళ్ళక పోతే మీరు దేవతార్చనను నీటిలో గాని, బియ్యంలో గాని ఉంచండి. మీరు భోజనం కోసం వేరే చోట మార్గాంతరం చూసుకోండి. దేవాలయం విషయంలో పార్థివ దేహం తీసే వరకు విశేష పూజలు పనికిరావు. మరి పార్థివదేహం 1,2 రోజులు తీయని పక్షంలో ప్రాత:కాలంలో నిత్య పూజ చేసి ప్రాకార గోపురం ఎదుట దేశవాళి ఆవును కట్టివేసి, దేవాలయం లోపలే నివేదన తయారుచేసి స్వామివారికి అర్చన, నివేదనలు పూర్తిచేయాలి. అంతేకాని నిత్యార్చనలు ఆపకూడదు కదా మరి! అందుకే ఇవి శాస్త్ర ఆధారంగా పెద్దలు ఏర్పాటు చేసిన కట్టుబడి. ఒక వేళ ఒక రోజంతా నివేదనలు ఆపితే సంప్రోక్షణ కార్యక్రమం చేయాలి.

**8.అయ్యా! మూఢం వెళ్ళిన వెంటనే రెండు రోజులలో మా అబ్బాయి పెళ్ళి?మరి మూఢమిలో పసుపు కొట్టుకోకుండా పనులు చేసుకొనుట ఎట్లు?**

ఒక మంచి తిథి, వార, నక్షత్రాలు కలిసిన రోజున వినాయకుడికి కొబ్బరికాయ కొట్టి నమస్కారం చేసి, అక్కడ నుండి ప్రతి రోజూ కూడా ప్రాత:కాలంలో వినాయకుడికి అర్చన చేసి, వివాహ పనులు అన్నీ కూడా పూర్తి చేసుకోండి. మూఢమి వెళ్ళగానే పసుపు కొట్టుకోవడం అనేది ప్రాంతీయ ఆచారమే. అయితే పసుపు కొట్టుకోవడం విషయంలో తయారు చేసిన పసుపును పెళ్ళిలో వాడవలెను. వినాయకుడికి ప్రథమంగా కొబ్బరికాయ కొట్టిన తరువాత మొట్టమొదట పసుపు, కుంకుమ, వక్కలు కొనుట ఆచారము.

## వార్తలు



### మన ఉమాకాంత్ సినిమాలో నటిస్తున్నాడు.

**ఈ** ఫోటోలో ఉన్న వ్యక్తులిర్వురూ మనకు సుపరిచితులే. అందేంటి అక్కినేని నాగార్జున మాకు తెలుసు ఆప్రక్కన...? భలేవారే! అత గాడ్ని ఎవరు మర్చిపోగలరు. మీలో ఎవరు కోటీశ్వరుడు మొదటి ఎపిసోడ్‌లో అనర్గళంగా నాగార్జున ప్రశ్నలు అడిగేలోపు ప్రశ్న-సమాధానం చెప్పిన అందరికీ గుర్తుండిపోయే **మన ఉమాకాంత్.** వీరి గురించి మన **"యజ్ఞోపవీతం"**లో ఇంటర్వ్యూకూడా వేశాం. అయితే సరే ఇపుడేంటి ఈసొల్లు అంటారా? అందేనండి ఇటీవల నాగార్జున నటించిన **"సోగ్గాడే చిన్నినాయన"**అనే సినిమాలో డబుల్ యాక్షన్‌లో జూనియర్ నాగార్జున పాత్రను ఉమాకాంత్‌లా నటించారు. నాగార్జున ఉమాకాంత్‌లా తన పాత్రను మరల్చుకున్నారు. ఇంతటితో నాగార్జున ఆగలేదు. త్వరలో తాను నిర్మిస్తున్న **"నిర్మలా కాన్వెంటు"**అను సినిమాలో ఉమాకాంత్ నేరుగా నటింప చేస్తున్నారు. ఈ సినిమాలో సినీహీరో శ్రీకాంత్ కుమారుడు హీరోగా నటిస్తున్నారు. ఇదండి సంగతి!



మంత్రాలయంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ ఐ.వైకృష్ణారావుతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీకాంత్‌శర్మ, తదితరులు

## దక్షిణను కూడా లంచమంటారా?

**చంద్రబాబుపై ఏపీ అర్చక సమాఖ్య ఆగ్రహం**

సాక్షి, హైదరాబాద్: భక్తులు పూజారులకు సమర్పించుకునే దక్షిణను కూడా సీఎం చంద్రబాబు లంచంగా అభివర్ణించడంపై ఏపీ అర్చక సమాఖ్య ఆగ్రహం వ్యక్తం చేసింది. శ్రీకాకుళంలో జరిగిన ఏపీఎన్జీవోల సభలో ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఆత్రేయబాబు, కార్యదర్శి పెద్దింటి రాంబాబు, ప్రతినిధులు పద్మనాభ శర్మ, సుధీర్ ఫణిగోపాల్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పూజారులకు, అర్చకులకు దక్షిణ సమర్పించడం సంప్రదాయంలో భాగమని.. దానిని లంచంగా, అవినీతిగా చిత్రీకరించడం తగదన్నారు. అధికారంలోకి వస్తే అర్చకులకు అనేక మేళ్లు చేస్తామని చెప్పిన చంద్రబాబు, నేడు ఇలా మాట్లాడడం శోచనీయమన్నారు. తమిళనాడులో ఆలయాల పేదరికానికి దక్షిణ కారణం కాదని.. అక్కడి రాజకీయ పార్టీలు ఆలయ ఆస్తులను ధారాదత్తం చేయడమే కారణమని తెలిపారు. రాష్ట్రంలో దేవాదాయ చట్ట సవరణ జరగకుంటే మన



ఆలయాలు కూడా అధోగతికి చేరేవని.. ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దూరదృష్టి వల్లే ఈరోజు అర్చకులు ఆలయాల్లో సేవలు చేయగలుగుతున్నారని వివరించారు. చంద్రబాబు దృష్టిలో తిరుమల తిరుపతి ఆలయం ఒక్కటే కనబడుతుంది కానీ దయనీయస్థితిలో ఉన్న 20 వేల గ్రామీణ ఆలయాలు కనపడట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నాన్నపై గజల్



రచన: రెంటాల వెంకటెశ్వర్లు.
పాడింది: గజల్ శ్రీనివాస్.

ఈ చెట్టుకేమొ విత్తుకు ఋణమున్నది తెలియదు
నాకేమొ నాన్న విలువ ఎంతన్నది తెలియ లేదు.

నాన్న నాకు చొక్కా తొడగడమే తెలిసింది గానీ,
కనిపించని నవచమొకటి కడుతున్నది తెలియదు

ఈ చెట్టుకేమొ విత్తుకు ఋణమున్నది తెలియదు
నాకేమొ నాన్న విలువ ఎంతన్నది తెలియ లేదు.

ముద్దులాడి నన్ను పైకి ఎగురవేయుట తెలుసుగాని
తనకన్నా ఎత్తున నిలువబెడుతున్నది తెలియదు

ఈ చెట్టుకేమొ విత్తుకు ఋణమున్నది తెలియదు
నాకేమొ నాన్న విలువ ఎంతన్నది తెలియ లేదు.

చేయి పట్టి నన్ను నాన్న నడిపించుట తెలుసుగాని
నాయాత్రకు శ్రీకారం చుడుతున్నది తెలియలేదు.

ఏమి తండ్రి రెంటాల కన్నీళ్ళను కూడా దాచి
నాకై చెమటగ ఖర్చు పెడుతున్నది తెలియలేదు.

ఈ చెట్టుకేమొ విత్తుకు ఋణమున్నది తెలియదు
నాకేమొ నాన్న విలువ ఎంతన్నది తెలియ లేదు.

ఏమా తండ్రి రెంటాల కన్నీళ్ళను కూడా దాచి
నాజీవం, నాసారం,తెలరచి చూచుకుంటేగానీ
నాన్నా! ఇలా నూవై జీవిస్తున్నది తెలియలేదు.

ఈ చెట్టుకేమొ విత్తుకు ఋణమున్నది తెలియదు
నాకేమొ నాన్న విలువ ఎంతన్నది తెలియ లేదు.

## అన్న ప్రాశన ఎపుడు చేయాలి? ఎక్కడ చేయాలి? ఎలా చేయాలి?



***"అన్న ప్రాశనమర్భకశ్చ శుభగం మాస్వేవ యుగ్మే శుభే!"*** కాలామృత కారులు అన్న ప్రాశనం ఎప్పుడు చేయాలి ? ఎలా చేయాలి? ఎక్కడ చేయాలి అని చెప్తున్నాడు. అలాగే ఎవరిచేత తినిపించాలి అనేది కూడా సంప్రదాయం చెప్తుంది.
ఎవరిచేత తినిపించాలి అనేది ధర్మంలో లేదు.
***"అన్న ప్రాశనమర్భకశ్చ శుభగం మస్యేవ యుగ్మే శుభే!"***
***షష్ఠాదామధవంచపాధిదివసే మాసే వధూనాం గృహే!!***
అంటుంది ధర్మం.

అయిదవ నెల ఐదవరోజు అంటే ఆరవనెలలో మొదటి ఐదవరోజు ఆరవనెలలో మొదటి ఐదవరోజు అమ్మాయి పుట్టింట్లో దేవతారాధన ఇంట్లో పూర్తి చేసి ఇష్టదేవతకు ప్రీతికరంగా నైవేద్యం సిద్దం చేయాలి. అది ఏమిటి అంటే **"దధి ఘృత మధు ఓదనం "** - దధి - పెరుగు; మధు- తేనె; ఘృతం - నెయ్యి; ఓదనం - అన్నం. ఈ నాలుగింటినీ కూడా తగిన పాళ్ళలో మేళవించి ముద్ద చేసుకోవాలి. నైవేద్యంగా సమర్పించి ఆ పదార్థమును వెండి పళ్ళెంలో పెట్టుకొని బంగారు చెంచాతో కానీ, ఉంగరంతో కానీ తీసి ముందుగా శిశువు తండ్రి/ తాతగారు-తండ్రి చేయాలి. అది ధర్మం. ఎందుకంటే ఏది చేసినా యజమాని తానే అవుతున్నాడు. **"ఆత్మావై పుత్రనామాసి"** వంటి మంత్రాలు చెప్పి **"అన్నవాన్ భవ" అమృతవాన్ భవ"** అని చెప్పాలి. అన్న ప్రాసన సమయంలో పెట్టే ఈ మొట్టమొదటి ముద్ద తండ్రి చేయాలి. అలవాటులో సంప్రదాయంలో మేనమామ తినిపించడం ఆచారంగా కూడా ఉంది . ఎందుకు చేయాలి? అయిదవనెల అయిదవ రోజు అంటే **" గర్భస్థ - గర్భంలో ఉన్నప్పుడు; "అంబుపాన దోష పరిహారార్థం"** అని సంకల్పం. పిండరూపంలో కడుపులో ఉన్నప్పుడు అనేక పదార్థము లను తిని ఉంటుంది. వాటికి సంబంధించిన సకల దోషములూ కూడా తొలగిపోవాలి అంటే ఇటువంటి మంత్రపూరితమైనటువంటి అన్నము ను తినిపిస్తే ఆ దోషం పోతుంది. ఇది మెడిసిన్. సంస్కృతిలో, సంప్రదా యంలో మన ఆచారాలన్నీ ఇలా ఆరోగ్య రహస్యాలతో ఆధునిక శాస్త్ర రహస్యాలతో మేళవింపబడి ఉన్నాయి. పరిశోధిస్తే తెలుస్తాయి. కనుక ఎక్కడ?- అమ్మాయి యింట్లో;-తండ్రి;ఎప్పుడు - అయిదవనెల ఐదవ రోజు; ఏమిటి? - దధి మధు ఘృతఓదనం.




# శ్రీవశిష్ఠకృత
# పరమేశ్వర స్తోత్రం

లింగంమూర్తిం శివం స్తుత్వాగాయత్ర్యాయోగమాప్తవాన్।
నిర్వాణం పరమం బ్రహ్మ వశిష్ఠోన్యశ్చ శంకరాత్॥ ॥1॥

నమ: కనకలింగాయ వేదలింగాయ వైనమ:।
నమ:పరమలింగాయ వ్యోమలింగాయ వైనమ:॥ ॥2॥

నమ: స్సహస్రలింగా వహ్నిలింగాయ వైనమ:।
నమ:పురాణలింగాయ శ్రుతిలింగాయ వైనమ:॥ ॥3॥

నమ:పాతాళలింగాయ బ్రహ్మలింగాయై వైనమ:।
నమోరహస్యలింగాయ సప్తద్విపోర్ధ్వలింగినే॥ ॥4॥


సమస్సర్వాత్మలింగాయ సర్వలోకాంగలింగినే।
సమస్త్వవ్యక్తలింగాయ బుద్ధిలింగాయ వైనమ:॥ ॥5॥

నమో హంకారలింగాయ భూతలింగాయ వైనమ:।
నమ:ఇంద్రియ లింగాయ నమస్తన్మాత్రలింగినే॥ ॥6॥

నమ:పురుషలింగాయ భావలింగాయ వైనమ:।
నమోరజోర్ధ్వలింగాయసత్త్వలింగాయ వైనమ:॥ ॥7॥

నమస్తే భవలింగాయ నమస్త్రైగుణ్యలింగినే।
నమోనాగలింగాయ తేజోలింగాయ వైనమ:॥ ॥8॥

నమో వాయూర్ధ్వలింగాయ శ్రుతిలింగాయ వైనమ:।
నమస్తే ధర్మలింగాయ సోమలింగాయ వైనమ:॥ ॥9॥



నమోయజ్ఞాంగలింగాయ యజ్ఞలింగాయ వైనమ:।
నమస్తే తత్త్వలింగాయ దేవానుగతలింగినే॥ ॥10॥



దిశన: పరమం యోగమపత్యం మత్సమం తథా।
బ్రహ్మచైవాక్షయం దేవ శమం చైవం పరం విభో॥ ॥11॥

అక్షయత్వం చ వంశస్య ధర్మేచ మతిమక్షయామ్।
వశిష్టాయవరం దత్వాతత్రైవాంతరధీయత:।
వశిష్ఠేన స్తుతశ్శంబు స్తుస్టశ్శ్రీపర్వతే పురా॥ ॥12॥




ఇతి శ్రీమహాపురాణే ఆగ్నేయే అగ్నివశిష్ఠసంవాదే వశిష్ఠకృత
పరమేశ్వరస్తుతిర్నామ సప్తదశాధికద్విశతతమోధ్యా:



# దైవానుగ్రహానికే యజ్ఞయాగాదులు



విశాఖపట్నం:ఫిబ్రవరి 14, గ్రహాల అనుకూలతతతో ఈతి బాధల నుంచి విముక్తి పొందవచ్చని శ్రీశారాదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. విశాఖ శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలు ఫిబ్రవరి 14వతేదీ ప్రారంభ మయ్యాంభీ సందర్భంగా స్వామిజీ ప్రసంగిస్తూ ఈ సంవత్సరం ఈతి బాధలు అధికమని,గ్రహాల అనుకూలత కోసం భగవంతుని కృప అవసరమని,లోక కళ్యాణం కాంక్షిస్తూ శారదాపీఠం యజ్ఞ,యాగాలు,మహా కుంభాభిషేకాలు నిర్వహిస్తుందన్నారు. వృశ్చిక రాశిలో శనితో కలిసి కుజుడు నెలవైన కాలంలో ప్రపంచానికి అరిష్టమని అన్నారు. ఈ కాలంలో పలు విధ్వంసాలు చేటుచేసుకుంటాయని,కరువు కాటకాలతో పాటు,ఎండల తీవ్రత అధికంగా వుంటుందని భక్తులకు వివరించారు. క్లిష్ట పరిస్థితుల నుంచి ప్రపంచాన్ని రక్షించేందుకు దైవానుగ్రహం అవసరమన్నారు.దైవానుగ్రహం కోరుతూ,యజ్ఞ,యాగాదులు నిర్వహించడం ద్వారా విపరీత పరిస్థితుల తీవ్రతను నివారించవచ్చన్నారు. తొలిరోజు కార్యక్రమంలో సినీనటుడు, యం.యల్.ఏ.నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా పూజలు చేశారు. చతుర్వేద సంహిత యాగం స్కంధ యాగంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.బ్రహ్మశ్రీ గరికపాటి ప్రవచన కార్యక్రమం జరిగింది.అనకాపల్లి యం.పి.ముత్తశెట్టి శ్రీనివాసరావు,యం.యల్.ఏలు బండారు సత్యనారాయణ మూర్తి,పీలా గోవింద్ ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఒకరోజు వై.యస్.ఆర్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ పాల్గొన్నారు.

## అష్టవిధ కాళికా మూర్తులు.. కాళికాదేవి గొప్పతనమేంటో తెలుసా?

తమో గర్భంలో దాగివున్న వెలుగుని, మృత్యుగర్భంలో దాగివున్న చేతనను, ఆ విద్యలో బీజ భూతంగా నిద్రాణ స్థితిలో ఉన్న స్థితి నుండి మేల్కొలిపే ప్రాణరూపమైన మహాప్రచండాగ్ని కాళికాదేవి. అలాంటి కాళికా మూర్తుల వర్ణన ఏమిటంటే...



1. దక్షిణ కాళిక
2. సిద్ద కాళిక
3. గుహ్య కాళిక
4. శ్రీ కాళిక
5. భద్రకాళిక
6. చాముండా కాళిక
7. శ్మశాన కాళిక
8. మహా కాళిక

ఇంకా సిద్దుల ధ్యాన పరంపరను అనుసరించి కాళికాదేవి అనేక రూపాలలో ఆ యా క్షేత్రాలలో సా ¿ÊÐd¡~. ¿± eT+çÔ ýËn Hû£uó'\ TH•sT. **22 అక్షరాల మంత్రం ప్రసిద్దమైంది. పంచ దశాక్షరమంత్రం, పంచాక్షరం, షడక్షరి సప్తాక్షరం, ఏకాక్షరమంత్రము, ఇలా పలు మంత్రాలను మంత్ర రత్నాకరం పేర్కొంది.** ఈ మంత్రాల సాధనలో నిర్దేశించిన ప్రకారం జపహోమ తర్పణాలు కూడా చెప్పబడ్డాయి. కాలాన్ని నడిపించేది, సాధకుల మృత్యు భయాన్ని పోగొట్టేది కాళికాదేవి. కఠినతరమైన ఆ ఉపాసన చేయగలిగితే అనంత శుభఫలాలు అందుతాయి. శిథిలాలను తొలగించి నూతన నిర్మాణాన్ని చేపట్టిన విధం మహాకాళిక తత్వంలో ప్రకటితమవుతుంది. కాళికా ఉపాసన ఇప్పటికి ఉజ్జయిని ప్రాంతాలలో అధికంగా ఉంది. వంగదేశం ఈ దేవతకు ప్రధాన ఆవాస స్థానం. ఇప్పటికీ ఉజ్జయినీ ప్రాంతాలలో కాళీ ఉపాసన అనేక రహస్య మార్గాలలో చేసేవారు ఎందరో సాధకులు ఉన్నట్లు చెబుతారు.





# అతలం నుండి పాతాళలోకం దాకా. . .

భారతీయ సనాతన సంప్రదాయంలోని పురాణ సాహిత్యంలో భూమండ లానికి సంబంధించిన భౌగోళిక విషయాలతో పాటు భూమికింద కూడా మరికొన్ని లోకాలు ఉన్నాయని అనేక సందర్భాలలో కనిపిస్తూ ఉంటుంది.

***ఈ క్రింది లోకాలు ఏమిటి?***

**అనే విషయాన్ని దేవీభాగవతంలో చూడవచ్చు-**

రాహుమండలం కింద సిద్ధులు, దారణులు, విద్యాదరులు, ఉండే పుణ్యలోకాలున్నాయి. వాటి విస్తీర్ణం పదివేల యోజ నాలు, ఈ లోకాల కింద యక్షులు, రాక్షసులు, భూతప్రేత పిశాచాలు విహరించే ఉత్తమ విహార ప్రదేశాలున్నాయి. వాటి కింద గాలి, మేఘాలు, ఉన్నంతవరకూ అంతరిక్షం ఉంది. అంతరిక్షానికి వంద యోజనాల కింద గరుడ పక్షులు,డేగలు, సారస పక్షులు, హంసలు,ఎగిరే భూమండలం వుంది. భూమి కింద అతలము, వితలము సుతలము, తలాతలము, మహాతల ము,రసాతలము, పాతాళము అని ఏడు లోకాలున్నాయి. ఇవి ఒక్కొక్కటి వెయ్యి యోజనాల పరిధిలో ఉంటాయి. ఒక్కొక్క లోకానికి మధ్య పది యోజనాల దూరం వుంటుంది.ఈ లోకాలన్నీ అన్ని రుతువులలోనూ అందంగా వుంటాయి. ఇక్కడ స్వర్గం కంటే సుఖ ప్రధమైవి లభిస్తాయి. విషయభోగాలకు, ఐశ్వర్య సుఖాలకు ఆటపట్టు అయిన ఉద్యానవనాలు, విహార భూములు ఇక్కడ వుంటాయి. బలవంతులైన దేవతలు, రాక్షసులు కూడా భార్యాబిడ్డలతో ఇక్కడ ఆనందం అనుభవిస్తుం టారు. ఇక్కడుండే వారికి ఎన్నెన్నో మాయలు తెలిసుంటాయి. మాయాబలంతో మంచి పట్టణాలు, నగరాలు ఎంతో సుందరం గా ఇక్కడి వారు నిర్మించుకుంటుంటారు. నాగులు, అసురులు తమతమ ప్రియురాళ్ళతో ఇక్కడ విహరిస్తుంటారు. ఇక్కడుండే వారికి భయమంటే ఏమిటో తెలియదు. ఇక్కడ సంచరించే నాగుల తలల మీద ఉండే మణుల కాంతితో ఆ ప్రదేశాలన్నీ పట్టపగలులా ప్రకాశిస్తుంటాయి. ఓషధులు, రసాయన పదార్థాలు,రసా అన్నపానాలు, స్నానాధికాలు, వీరికి అవసరమే ఉండవు. ముసలితనం కానీ,మరణం కానీ, వీరికి వుండదు. వీరి శరీరాలు చమట పట్టవు. అలసట కూడా ఉండదు. వీరికి శ్రీ విష్ణువు సుదర్శన చక్రంతో తప్ప వేరే ఇతరమైన వాటితో మృత్యు భయమనేది వుండదు.

కింది లోకాలలో మొదటిది **అతలము.**

ఇది ఎంతో మనోహరంగా ఉంటుంది.

మాయ అనే దానవుడి కుమారుడైన బలుడా ఇక్కడ నివసి స్తాడు. అన్ని కోర్కెలు తీర్చగల 96 మాయలను బలుడు సృష్టించాడు. ఇంకా విచిత్ర మేమిటంటే ఈ బలుడు ఆవలిస్తే అందమైన స్త్రీలు అక్కడ అవతరిస్తుంటారు. ఆ స్త్రీలు తమ తమ ప్రియులను తమవెంట బిలాలలోకి తీసుకువెళ్ళి బంగా రం రసం తాగిస్తారట.

**అతలలోకం కింద వుండే లోకం వితలం.**

ఆటకేశ్వరుడు అనే పేరుతో పరమేశ్వరుడు ఇక్కడ నివసి స్తాడు. తన పరివారంతో బ్రహ్మచేస్తున్న సృష్టిని ఆటకేశ్వరుడు వృద్ధి చేస్తుంటారు. పార్వతీ,ఆటకేశ్వరుల ప్రభావంతో ఆటకీ నది ఇక్కడ ప్రవహిస్తుంటుంది. గాలి సహాయంతో అగ్ని దేవుడు ఆ నదిలోని నీటిని తాగుతుంటాడు. అలా నీరు తాగిన అనంతరం అగ్ని దేవుడి నోటి నుండి బంగారం వెలువడుతుందట. ఆ బంగారమంటే ఆలోకంలో వుండే రాక్షసులకు మహా ఇష్టం.వితలం అనే ఈ లోకం కింద సుతలం అనే లోకముంటుంది. ఇది అన్నింటికంటే శ్రేష్టమైనది. ఇక్కడ బలి చక్రవర్తి ఉంటాడు. ఇంద్రుడికి ఉపకారం చెయ్యటం కోసం శ్రీ మహావిష్ణువు వామనుడై బలిని ఈ లోకానికి పంపాడు. బలి దగ్గర ఉన్నంత సంపద దేవేంద్రుడి దగ్గర కూడా వుండదట. బలివామనుల కథలో వామనుడు బలి చక్రవర్తిని భూలోకం లో లేకుండా చేశాడని పైపైకి అనిపించిన అంతరార్థాన్ని పరిశీలిస్తే మాత్రం ఎంతో శ్రేష్టమైన సుతల లోకానికి అధిపతిని చేశాడని తెలుస్తుంది. సుతలం కింద తలాతల లోకం ఉంది. అక్కడ రాక్షసరాజైన మయుడు నివసిస్తుంటాడు. ఈశ్వరానుగ్రహం వల్లే యముడు ఈలోకంలో స్థిరపడ్డాడు. తలాతలం క్రింద మహాతలముంది. కద్రు వుడు జన్మించిన నాగులలో క్రోధివశుడు తదితర నాగులు ఈ లోకంలోనే ఉన్నారు. అనేక తలలు కలిగిన నాగులుం టాయిక్కడ. కుహకుడు, తక్షకుడు, సుషేణుడు, కాళీయుడు లాంటి ప్రధానమైన నాగులకు ఈ లోకమే ఆవాసం. పెద్దపెద్ద పడగలతో ఈ నాగులన్నీ ఎంతో భయం గొలుపుతుంటాయి. గరుత్మంతుడు ఒక్కడే వీరికి ప్రాణహరుడు. ఎన్నెనో క్రీడలలో ఈనాగులంతా విశారదులు.మహాతలం కింద రసాతల ముంది.

